విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

బుధవారం 5 మార్చి 2025 8 పేజీలు

అమ్మ అలక చూడ తరమా

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: సకల చరాచర సృష్టికి అమ్మ అయిన ఆది పరాశక్తి ఆగ్రహించింది. ప్రాణనాథుడైన పరమశివుడిపై అలకబూనింది. అసలే ఆగ్రహం. ఆపై అలక. అలాంటి స్థితిలో జ్ఞానాంబిక అమ్మవారిని నేరుగా చూడటం ఎవరికి సాధ్యమవుతుంది. అందుకే దేవతా సమూహం ఆ సమయంలో దర్శించుకునేందుకు సాహసించలేదు. ఇలాంటి స్థితిలో ఉన్న అమ్మ జ్ఞానాంబిక భక్తుల పాలిట కల్పతరువై దర్పణంలో దర్శనమిస్తుంది. మహా శివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా 12వ రోజైన మంగళవారం పల్లకీ సేవ నిర్వహించారు. గంగాదేవిని వివాహమాడిన విషయాన్ని పరమశివుడు పార్వతీదేవికి చెప్పక పోవడంతో ఆమె ఆగ్రహించి

2

టీటీడీ అన్న ప్రసాద మెనూలో మార్పులు

- బ్రేక్ దర్శనాలపై టిటిడిలో చర్చ

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : తిరుమలలో అన్న ప్రసాదం మెనూలో మార్పులు చేయాలని టీటీడీ నిర్ణయించింది కొత్త బోర్డు కొలువుతీరిన తర్వాత అన్నప్రసాద మెనూలో కొత్త పదార్థాలను చేర్చాలని చైర్మన్ నిర్ణయించారు ఈ మేరకు ఇప్పటికే ప్రయోగాత్మకంగా అమలు చేశారు భక్తుల నుంచి సానుకూల స్పందన రావటంతో కొనసాగించాలని నిర్ణయం తీసుకున్నారు ఇదే సమయంలో బ్రేక్ దర్శనాల విషయంలోనూ టీటీడీలో చర్చ మొదలైంది పెరుగుతున్న బ్రేక్ దర్శనాలను కుదించే అంశం పరిశీలన చేస్తున్నారు. శ్రీవారి భక్తులకు తిరుమలలోని వెంగమాంబ అన్నప్రసాద వితరణ కేంద్రంలో అన్నప్రసాదంలో కొత్తగా మసాలా వడలు పెట్టాలని నిర్ణయించింది ఇప్పటికే ట్రయల్ రన్ లో భాగంగా దాదాపు 5 వేల మంది భక్తులకు ఉల్లిపాయలు వాడకుండా చేసిన మసాలా వడలను వడ్డించారు ఇక ఈనెల 6వ తేదీ నుంచి పూర్తిస్థాయి అమల్లోకి తెచ్చేలా నిర్ణయం తీసుకున్నారు దీంతో పాటుగా తిరుమలలో మంచినీటి కోసం వినియోగిస్తున్న గాజు సీసాల స్థానంలో కొత్తగా టెట్రా ప్యాకెట్లు అందుబాటులోకి తీసుకు రావాలని టీటీడీ నిర్ణయించింది త్వరలోనే ఈ విధానం అమల్లోకి రానుంది తిరుమలలో శ్రీవారి బ్రేక్ దర్శనాల కోసం టీటీడీ పై ఒత్తిడి పెరుగుతుంది తాజాగా తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫారసు లేఖలపై కూడా వీఐపీ బ్రేక్ 300 దర్శన టికెట్లు ఇచ్చేందుకు ప్రభుత్వం అంగీకారం

2

అలిపిరి మెట్లమార్గంలోని గాలిగోపురం వద్ద

చిరుత సంచారం

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ :

అలిపిరి మెట్టు మార్గంలోని ఓ దుకాణం సీసీ కెమారాల్లో రికార్డైన దృశ్యాలు సోమవారం అర్థరాత్రి 1 గంట సమయంలో సంచరించిన చిరుత భక్తులు రాకపోకలు లేని అర్థరాత్రి వేళల్లో చిన్న జంతువులను వేటాడెందుకు సంచరించే చిరుతలు, వన్యమృగాలు భక్తులు సురక్షితంగా తిరుమల చేరుకునేలా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేస్తున్న టీటీడీ, అటవీశాఖ సా 6 గంటల నుండి 7వ మైలు వద్దనుండి నరసింహస్వామి గుడి వరకు భక్తులను గుంపులుగా పంపుతున్న అటవీశాఖ సిబ్బంది వన్యవృగాల నుండి ఎలాంటి ప్రమాదం కలగకుండా చేపట్టాల్సిన శాశ్వత చర్యలపై వైల్డ్ పైఫ్ నిపుణులు, టీటీడీ కసరత్తు.

రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం అమలవుతుంది

- మాజీ మంత్రి వైసిపి నేత ఆర్కే రోజా

విశాలాంధ్ర - చిత్తూరు: రాష్ట్రంలో ప్రస్తుతం రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతున్నట్టు వైసిపి నేత మాజీ మంత్రి ఆర్కే రోజా ఆరోపించారు. మంగళవారం చిత్తూరు జైల్లో ఉన్న పలువురు వైసిపి కార్యకర్తలను పరామర్శించారు. తదుపరి మాజీ మంత్రి విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి సంక్షేమాన్ని విస్మరించి రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా నేడు అనవసరంగా వైసీపీ కార్యకర్తలపై తప్పుడు కేసులు నమోదు చేస్తున్నారని ఆరోపించారు. ఉద్దేశపూర్వకంగానే పోసాని కృష్ణ మురళిపై వరుస కేసులు నమోదు చేస్తున్నట్లు చెప్పారు. పోసాని కృష్ణ మురళి అరెస్ విషయంలో సుప్రీంకోర్టు మార్గదర్శకాలను సైతం విస్మరించారన్నారు. అధికారులు సైతం ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని, 9 నెలల కాలంలోనే ఈ ప్రభుత్వం చెత్త ప్రభుత్వంగా మారిందని ప్రజలు గుర్తించారన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయు లో సైతం ప్రభుత్వ తీరుపై వ్యతిరేక నెలకొందని ఇందుకు సాక్ష్యం ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలేనని చెప్పారు. నేడు రాష్ట్రవ్యాప్తంగా బెల్ట్ షాపులు విచ్చలవిడిగా వెలుస్తున్నాయని, గంజాయి విక్రయాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందన్నారు. నగిరి నియోజకవర్గంలోని పుత్తూరులో గంజాయి విక్రయాలు యదేచ్ఛగా జరుగుతున్న పట్టించుకునే నాధుడే లేడని చెప్పారు.

సాయినగర్ రెసిడెన్షియల్ ఏరియాలో

బ్రాందీ షాపులు పెట్టొద్దు

బ్రాందీ షాప్ ఎంతవరకు దశలవారు పోరాటం చేస్తాం : సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి డిమాండ్

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి రూరల్ మండలం సాయి నగర్ గ్రామపంచాయతీ రెసిడెన్షియల్ ఏరియాలో నూతనంగా ఏర్పాటు చేయదలచిన బ్రాందీ షాపును తక్షణమే నిలుపదలు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి డిమాండ్ చేశారు. తిరుపతి శ్రీ పద్మావతి బైరాగి పట్టెడ రోడ్డు నుండి అవిలాలకు పోయే దారిలో రెసిడెన్షియల్ ఏరియాలో మధ్య బ్రాందీ షాప్ పెట్టడాన్ని వ్యతిరేకిస్తూ సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో బ్రాందీ షాపుకు వ్యతిరేకంగా ధర్నా నిర్వహించారు ఈ ధర్నా నుద్దేశించి సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి మాట్లాడుతూ తిరుపతి రూరల్ సాయి నగర్ గ్రామపంచాయతీ లో తిరుమల, తిరుపతి దేవస్థానంలో పనిచేస్తున్న ఉద్యోగులు పనిచేసే

2

టీటీడీ అన్నప్రసాద మెనూలో మార్పులు

(మొదటి పేజీ తరువాయి) తెలపడంతో మరింతగా లేఖల సంఖ్య పెరుగుతుంది ఏపీ ప్రభుత్వం ఆమోదం తెలిపిన తమ లేఖలు తీసుకోవడం లేదని తెలంగాణ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ప్రస్తుతం ఏపీ నుంచి ఏపీ ప్రజా ప్రతినిధుల ద్వారానే 1800 నుంచి 2 వేల వరకు బ్రేక్ దర్శనాల టికెట్లు ఇస్తున్నట్లు సమాచారం ఇక పలువురు ప్రముఖులు ప్రభుత్వంలోని కీలక విభాగాల నుంచి వచ్చే విఐపి లతో పాటుగా దాతలు శ్రీవాణి ట్రస్ట్ కు ఇచ్చే భక్తులకు మరో 1500 బ్రేక్ టిక్కెట్లు ఇవ్వాల్సి వస్తుందని అధికారులు చెప్తున్నారు అన్ని కేటగిరీల్లోనూ విఐపి బ్రేక్ దర్శనాలు రోజుకు దాదాపు 7వేల నుంచి 7,500 వరకు ఇవ్వాల్సి వస్తుందని వాపోతున్నారు వీరందరికీ దర్శనం చేయించడానికి ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు సమయం తీసుకుంటున్నారు పెరిగిన బ్రేక్ దర్శన సిఫారసులను ఎక్కడ తగ్గించాలో అర్థం కాక టిటిడి అధికారులు ఇబ్బంది పడుతున్నారు దీంతో తెలంగాణ సిఫార్సు లేఖలతో వస్తున్న భక్తులు తమలేఖలకు ప్రాధాన్యత ఇవ్వకపోవడం పైన ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఇప్పుడు ఈ లేఖలు దర్శనాల విషయంలో టిటిడి ఈనెల 8న జరిగే బోర్డు సమావేశంలో చర్చించి ఒక నిర్ణయానికి వచ్చే అవకాశం కనిపిస్తుంది.

అమ్మ అలక చూడ తరమా

(మొదటి పేజీ తరువాయి) అలకబూనుతుంది. ఆదిశక్తి అలకను బుజ్జగించేందుకు వెనుక పల్లకీలో గంగాదేవితో కలసి పయనమవుతాడు. ముందు పల్లకీలో జ్ఞానప్రసూనాంబ దేవి ఆశీనులై ఎదురుగా దర్పణంలో భక్తులకు దర్శనమిస్తారు. ఈ సందర్భంగా ఉత్సవమూర్తులను స్వర్ణాభరణాలు, పట్టు వస్త్రాలు, పూలతో అలంకరించారు. దర్పణంలో అలక బూనిన అమ్మవారిని దర్శించుకున్న భక్తులు పులకించి పోయారు. సకల పరిచార గణం వెంట రాగా స్వామి, అమ్మవార్లు చిద్విలాసులై భక్తులపై వరాల జల్లు కురిపించారు. భక్తులు కర్పూర హారతులు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

బ్రాందీ షాపులు పెట్టొద్దు

(మొదటి పేజీ తరువాయి) విశ్రాంతి తీసుకుంటున్న ఉద్యోగులు పెద్ద సంఖ్యలో ఇక్కడ నివాసం ఉంటున్నారని అదే పద్ధతులలో ఓ పక్క 50వేల మంది పైగా అప్పులు తీసుకుంటున్నటువంటి ఇండియన్ బ్యాంకు మరోపక్క 60 పడకల హాస్పిటల్ సుమారు మూడు స్కూల్లు ఇక్కడ నడుపుతున్నాయని ఇలాంటి ప్రాంతంలో బ్రాందీ షాప్ పెట్టడానికి ఎక్సైజ్ అధికారులు ఎలా అనుమతిని మంజూరు చేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు మహిళలు రోజు వెయ్యి మంది అప్పులు కోసం ఇదే దారిలో వచ్చి బ్యాంకులో డివైడర్ పైన కూర్చుంటారని ఇక్కడ మద్యం తాగి రోడ్డు మీదనే విచ్చలవిడి గా అసాంఘిక చర్యలు పెరిగిపోయి శాంతి భద్రతలకు విఘాతం కలిగే ప్రమాదం ఉన్నందున ఇక్కడ బ్రాందీ షాపు అనుమతిని రద్దు చేయాలని జిల్లా కలెక్టర్ జిల్లా ఎక్సైజ్ అధికారులు చెప్పిన చూచిచూస్తున్నట్టు వ్యవహరించడం సరైంది కాదని అందుకోసమే అసలు వారు పోరాటానికి పిలుపునిచ్చామని తెలియజేశారు రేపు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తూ ఉన్నామని ఈనెల 10వ తారీఖున సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించబోతున్నామని ధర్మాలకు సాయి నగర ప్రజలు ప్రజాసంఘాలు లింగేశ్వర నగర్ ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని వైన్ షాప్ ఎత్తే అంతవరకు ప్రజలకు సిపిఐ అండగా ఉంటది అని తెలియజేశారు. ఈ ధర్నా కార్యక్రమం సాయి నగర్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య నగర కార్యదర్శి జే విశ్వనాథ్ జిల్లా సమితి సభ్యులు ఎన్ శ్రీరాములు యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ పద్మనాభం రెడ్డి ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి నాగరాజ్ జిల్లా అధ్యక్షులు శారులత మహిళా సంఘం నగర అధ్యక్షులు రత్నమ్మ ప్రమీల కామాక్షి గుర్రప్ప సూరి అల్లాబక్షు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ లైన్ మెన్ దినోత్సవం



విశాలాంధ్ర - పుత్తూరు : పుత్తూరు పట్టణంలోని విద్యుత్ డివిజనల్ ఆఫీస్ నందు మంగళవారం ఘనంగా జాతీయ లైన్మెన్ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తిరుపతి డివిజన్ విద్యుత్ సూపరింటెండెంట్ సురేంద్రనాయుడు పాల్గొన్నారు. అనంతరం ఆయన లైన్మెన్ ను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఏటా మార్చి 4వ తేదీ జాతీయ లైన్మెన్ దినోత్సవం గుర్తించి జరుపుకోవడానికి అవకాశం కల్పించిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యుత్ లైన్ మాన్ ప్రతి ఒక్కరూ కీలకమైన వ్యక్తులని కొనియాడారు. వారికి ముందస్తు జాగ్రత్తలు సూచనలు అందించారు. సమాజానికి కరెంటు కోతలు లేకుండా నిర్వహించడంలో లైన్ మాన్ పాత్ర చాలా కీలకమైందని తెలియజేశారు. కరెంటు పోతే ప్రతి ఒక్కరు మొట్టమొదటి గుర్తించేది విద్యుత్ విద్యుత్ లైన్మెన్ అని తెలిపారు. ప్రతిభ కనబరిచిన లైన్మెన్ లందరికి కూడా సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈఈ లు దేవాశీర్వాదం, బాలాజీ, ఏడిఈ లు శంకరయ్య, రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

మాజీ డిప్యూటీ సీఎంను విమర్శించడం తగదు

విశాలాంధ్ర - కార్వేటినగరం: వార్డు మెంబరుక్కు దిఖాణ లేని వ్యక్తి నీతికి, నిజాయితీకి నిదర్శనంగా ఉంటున్న మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామిపై విమర్శలు చేయడం తగదని వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ శేఖర్ రాజు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కన్వీనర్ మాట్లాడుతూ కనీసం వార్డు మెంబర్ గా గెలుపొందని వ్యక్తి రాష్ట్ర మాజీ డిప్యూటీ సీఎం ఉంటూ వచ్చిన కళత్తూరు నారాయణస్వామిని విమర్శలు గుప్పించడం మంచికాదని హెచ్చరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి హోదాలో ఉన్న చంద్రబాబు నాయుడు ప్రతి పక్ష నాయకులకు చిన్న పని చేసినా సహించబోనని చెప్పింది వాస్తవమా కాదా అన్ని ప్రశ్నించారు. ప్రతి పక్షాలు వాస్తవాలు మాట్లాడితే విమర్శలకు దిగుతారా..? ఉన్నత స్థాయిలో ఉన్న వ్యక్తిని ఏక వచనంతో మాట్లాడటం మీకే తగునని. వైఎస్సార్సీపీ పార్టీ క్రమశిక్షణకు మారు పేరని, ప్రతి ఒక్కరూ హుందాగ వ్యవహరించాలని మా పార్టీ పెద్దల నిర్ణయమన్నారు. అందుకు మేము కట్టుబడి ఉన్నామని, మీలాంటి చోటా నాయకుడు కూడా చిన్న పెద్దనే తేడా లేకుండా మాట్లాడటం మీ పెద్దలు నేర్పిన పాఠాలని గుర్తు చేశారు. మాత్రమ అనంతరం ఎస్సీసెల్ కార్యదర్శి వెంకటరత్నం మాట్లాడుతూ వైఎస్సార్సీపీ అధికారంలో ఉన్న 5 సంవత్సరాల్లో డిప్యూటీ సీఎంగా నారాయణస్వామి చేసిన అభివృద్ధి కళ్ళముందే కనిపిస్తున్నాయని. జగనన్న కాలనీల పేరుతో పెద్ద గ్రామాలే ఏర్పాటు చేసిన ఘనత నారాయణస్వామిదేనని అన్నారు. పురాతన ఆలయాలను పునర్నిర్మాణం చేపట్టి పూర్వ వైభవం తీసుకొచ్చిన ఘనత కూడా నారాయణస్వామిదేనని, కార్వేటినగరంలో శిథిలావస్థలో ఉన్న చారిత్రక కట్టడమైన రాణి మహలు పురావస్తుశాఖ వారికిఅప్పగించి అభివృద్ధికి రూ.8 కోట్లు మంజూరుకు ప్రతి పాదనలు పంపిన వ్యక్తి మాజీ డిప్యూటీ సీఎం కాదా అన్నారు. ఆ అభివృద్ధి పనులు నిలవ కుండా మీ అధికారాన్ని వినియోగించి పనులు చేసి మంచి పేరు తెచ్చుకోవాలని చురకలు అంటించారు. అలాంటి వ్యక్తిపై దిగజారుడు మాటలతో విమర్శలు గుప్పించడం అతనికి సబబు కాదని, నేడు మీకు అధికారం ఉందని ఆరోపణలకు దిగితే రానున్న రోజుల్లో తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఉన్నత పదవుల్లో ఉంటున్న కూటమి నాయకులు ఎందరో ఉన్నారని ఎలాంటి అర్హత లేని వ్యక్తి విమర్శలకు దిగి టీడీపీకి మాయని మచ్చగా మారుతున్నాడని అది మంచికాదని, రానున్న రోజుల్లో ప్రజలకు సమాధానం చెప్పక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మేజర్ పంచాయతీ సర్పంచ్ ధనంజయవర్మ సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు లోకనాథరెడ్డి, శేషాద్రి, పురుషోత్తం రాజు, వెంకటేష్, సుబ్రమణ్యం, మునికృష్ణ, ప్రభాకరరెడ్డి, రాజ పలువురు వైఎస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు.

మాస్టర్ ప్లాన్ రోడ్లలో పార్కింగ్ వాహనాలు తొలగించండి

- కమిషనర్ ఎన్.మౌర్య

విశాలాంధ్ర- తిరుపతి : నగరంలో నూతనంగా ఏర్పాటు చేసిన మాస్టర్ ప్లాన్ రోడ్లు, ఫ్రీ లెఫ్ట్ ల వద్ద అడ్డదిడ్డంగా పార్కింగ్ చేసిన వాహనాలను తొలగించాలని టౌన్ ప్లానింగ్ అధికారులను కమిషనర్ ఎన్.మౌర్య ఆదేశించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక లో వచ్చిన ఫిర్యాదుల మేరకు మంగళవారం ఉదయం 41, 35 వార్డుల్లో కార్పొరేటర్ ఆర్.సి.మునిక్రిష్ణ, ఇంజినీరింగ్, హెల్త్, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ అధికారులతో కలసి కమిషనర్ పరిశీలన చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో కొత్తగా వేసిన మాస్టర్ ప్లాన్ రోడ్లలో వాహనాలను నెలల తరబడి అడ్డదిడ్డంగా పార్కింగ్ చేయడం వలన రాకపోకలకు ఇబ్బందిగా ఉందని పలు పిర్యాదులు వచ్చాయని అన్నారు. పరిశీలించామని వెంటనే ఆ వాహనాలు తొలగించే ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. అలాగే అక్కడక్కడ మురుగునీటి కాలువలు లీక్ అవుతున్నాయని వాటిని మరమ్మత్తులు చేయిస్తున్నమని అన్నారు. ఇండ్ల వద్ద కాలువల్లో చెత్త వేయడం వలన ఈ పరిస్థితి వస్తోందని, ప్రజలు చెత్తను మీ ఇండ్లకు వచ్చే మా సిబ్బందికి అందించి సహకరించాలని అన్నారు. కాలువలు శుభ్రంగా ఉంచాలని, కింద పేరుకు పోయిన మట్టిని కూడా జెసిబి ల సాయంతో తొలగించి శుభ్రంగా ఉంచాలని అన్నారు. కమిషనర్ వెంట అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, డి.ఈ.లు మధు, రమణ, శిల్ప, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారి రవి, ఏసిపి మూర్తి, సర్వేయర్ కోటేశ్వర రావు, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, తదితరులు ఉన్నారు.

వెంకన్నస్వామి ఉత్సవ ఊరేగింపులో బొల్లినేని జగన్నాథం నాయుడు

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: మండలంలోని తొండమాన్ పురం లో వెలసి యున్న కలియుగ వెంకన్న స్వామి ఉత్సవాల భాగంగా ప్రముఖ సంఘ సేవకులు, టిడిపి సీనియర్ నాయకులు రాచ గున్నేరి మాజీ సర్పంచ్ బొల్లినేని జగన్నాథం నాయుడు, స్వామి వారి ఉత్సవ ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొని, స్వామివారిని దర్శించు కున్నారు. ఈ కార్యక్రమంలో బొల్లినేని అనుచరులు ,తదితరులు పాల్గొన్నారు.

ఐసిడిఎస్ ఆధ్వర్యంలో న్యూట్రిషన్‌పై అవగాహన

విశాలాంధ్ర - పలమనేరు : అంతర్జాతీయ మహిళా దినోత్సవం లో భాగంగా పలమనేర్ మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం ఐ సి డి ఎస్ ఆధ్వర్యంలో హెల్త్ ఉమెన్ మరియు హ్యాపీ ఉమెన్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఐ సి డి ఎస్, సిడిపిఓ ఇందిరా ప్రియదర్శిని ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ వెంకటరమణారెడ్డి ముఖ్య అతిథులకు హాజరయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా హెల్త్ ఉమెన్, హ్యాపీ ఉమెన్ కార్యక్రమానికి అంగన్వాడీ కార్యకర్తలు, మినీ వర్కర్లు తయారుచేసుకొచ్చిన వివిధ రకాల పిండి వంటలను ఎగ్జిబిషన్ ద్వారా ప్రదర్శింపజేశారు. తయారుచేసిన వివిధ రకాల పిండి వంటలను కమిషనర్ రమణారెడ్డి పరిశీలించి ఐసీడీఎస్ అధికారులకు, అంగన్వాడి వర్కర్లకు, మినీ వర్కర్లకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రస్తుతం తయారుచేసిన పిండి వంటలు గురించి అంగన్వాడి కేంద్రానికి వచ్చే గర్భవతులకు బాలింతలకు, స్థానికులకు అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం ఐసిడిఎస్ సూపర్వైజర్లు నజ్మా, గీత, మాధవి లత, లత మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇప్పటికే అనేక మండలాల్లో, క్లస్టర్ ,సెక్టార్లలో అంగన్వాడి కేంద్రాల నందు ఇలాంటి ఎగ్జిబిషన్ ద్వారా గర్భవతులకు, బాలింతలకు అవగాహన కల్పించామన్నారు. అదేవిధంగా అంగన్వాడి పిల్లలు, బాలికల ద్వారా చెట్లు నాటించడం , సైకిల్ ర్యాలీలు, బాల్య వివాహాలపై, బాల కార్మికులు నిర్మూలన, బాలికలు, మహిళల హక్కులపై అవగాహన కల్పించామని తెలిపారు. ఈ విధంగా మార్చి 1వ తేదీ నుండి ఎనిమిదో తేదీ వరకు ఐసిడి ఎస్, ఆధ్వర్యంలో రోజుకో కార్యక్రమాన్ని నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా అధికారి బాబా, మేనేజర్ ఖాదర్ భాషా, మునిసిపల్ సిబ్బంది, అంగనవాడి వర్కర్ల, మినీ వర్కర్లు పాల్గొన్నారు.

ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటుచేయాలి : ఏఐటియుసి

హామీల అమలు కోసం దశలవారీ పోరాటాలు : ఎన్.డి.రవి

విశాలాంధ్ర- తిరుపతి : ఏఐటియుసికి అనుబంధ సంఘమైన ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని దశలవారీ పోరాటాలకు పిలుపునిచ్చింది. అందులో భాగంగా తిరుపతి ఆర్టీసీ బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద తిరుపతి నగర కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆటో కార్మికుల నిరసన కార్యక్రమం జరిగింది. ఈ నిరసన కార్యక్రమానికి ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి ఎన్.డి.రవి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోటని ప్రభుత్వం ఎన్నికల్లో అనేక హామీలు ఇచ్చిందని సూపర్ సిక్స్ పేరుతో ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డుని ఏర్పాటు చేస్తానని వాహనాలు ఆటోలు కొనుగోలుకు 15వేల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తామని టాక్సీలు రద్దు చేస్తామని గ్రీన్ చాక్సు ఎత్తివేస్తామని టోల్ గేట్లలు పార్కింగ్ ఫీజులలో రాయితీలు కల్పిస్తామని అనేక హామీలతో అధికారులకు వచ్చిన కూటమి ప్రభుత్వం ఎనిమిది నెలలు కావస్తున్న నేటికీ కూడా ఒక్క హామీ అమలు చేయడానికి సంసిద్ధత వ్యక్తం చేయలేదని అందుకే ఏఐటియుసి ఆధ్వర్యంలో దశలవాది పోరాటా లకు పిలుపునివ్వడం జరిగిందని ఆయన అన్నారు.ఆటో కార్మికు లకు అండగా హక్కుల సాధన కోసం పోలీసులు ఈ చలానాలు ట్రాఫిక్ పోలీసులు మునిసిపల్ అధికారులు అనేక ఇబ్బందులు పెడుతున్న ఇబ్బందులు అన్నింటిని ఓర్చుకొని సమస్యల సాధనకు కాటు కార్మి కులు ఐక్యంగా ముందుకు నడుస్తున్నారని ఇదే ఐక్యతతో ప్రభుత్వం మెడలు వంచి హామీలు అమలుకు పోరాటాలకు సన్నద్ధం కావాలి అని అందుకు ఏఐటియుసి ఎర్రజెండా మీకు అండగా ఉంటుంది సమస్యలు సాధించేవరకు ఏఐటియుసి సందరశీల పోరాటాలకు పూనుకుంటుందన్నారు. ఇంకా ఈ కార్యక్ర మంలో నాయకుల ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు .పురుషోత్తం రెడ్డి. ఆటో యూనియన్ నగర అధ్యక్ష కార్యదర్శులు .సురేష్ .వెంకటేష్ నగర నాయకులు. కృష్ణ .భూపాల్ బాల .పార్వతి .పార్వతి .భాస్కర్ కాశి .లక్ష్మణ్ .నవీన్. శంకరయ్య .వాణి .ఆనందో .పాల్గొన్నారు

వరికి గిట్టుబాటు ధర కల్పించండి

-డీసీసీ అధ్యక్షులు బాలగురవం బాబు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: వరికి గిట్టుబాటు ధర కల్పించాలని కాంగ్రెస్ పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షులు బాలగురవం బాబు డిమాండు చేశారు. కాంగ్రెస్ పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం సమన్వయకర్త తలపా దామోదరంరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఆయన శ్రీకాళహస్తి మండలం ఊరందూరు ప్రాంతంలో పర్యటించారు. పొలాల్లోకి వెళ్లి వరి రైతులు పడుతున్న బాధలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బాలగురవం బాబు మాట్లాడుతూ... గిట్టుబాటు ధర లేక పోవడంతో రైతులు చాలా మంది తాము పండించిన వరి ధాన్యాన్ని కల్లాల్లోనే ఉంచుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వరికి గిట్టుబాటు ధర కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆయన ఆరోపించారు. గత ఏడాది 75కిలోల బస్తా ధర రూ.2,500 పలికితే.... ఈ ఏడాది రూ.1600 కూడా పలకడం లేదన్నారు. వరి ధాన్యం ధర భారీగా పతనం కావడంతో అన్నదాత ఆందోళన చెందుతున్నాడని బాలగురవం బాబు ఆవేదన వ్యక్తం చేశారు. అసలే అకాల వర్షాలతో దిగుబడి తగ్గిందని... దీనికి తోడు ధాన్యం ధర పాతాళానికి పడిపోవడంతో రైతులకు పెట్టుబడి కూడా గిట్టడం లేదన్నారు. ఇంత జరుగుతున్నప్పటికీ పాలకులు పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వం ఇకనైనా స్పందించి వరి రైతుకు గిట్టుబాటు ధర కల్పించాలని ఆయన డిమాండు చేశారు. లేదంటే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని బాలగురవం బాబు హెచ్చరించారు. ఇక తలపా దామోదరంరెడ్డి మాట్లాడుతూ... దేశానికి వెన్నె ముక అయిన రైతన్న నేడు గిట్టుబాటు ధర లేక అప్పుల ఊబిలో కూరుకు పోతు న్నాడని... ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కోశాధికారి వేలు, జిల్లా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి కరీముల్లా, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్రరెడ్డి పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్యంకు బొజ్జల రిషితా రెడ్డి పరామర్శ

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: ఇటీవల చెన్నైలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ నందు కాలు సర్జరీ చేసుకొని తన నివాసం వద్ద విశ్రాంతి తీసుకుంటున్న టిడిపి సీనియర్ నేత సుబ్రహ్మణ్యం ను స్థానిక శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితా రెడ్డి పరామర్శించి ఆరోగ్య వివరాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసు కుని త్వరగా కోలుకొని పార్టీ కార్యక్రమాల్లో పాలుపంచుకోవాలని ఆకాంక్షించారు. బొజ్జల రిషితా రెడ్డి వెంట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు, టిడిపి పట్టణ మహిళా అధ్యక్షులు అలంసుమతి, తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

ఇష్టపడే చదివితే ఉత్తమ ఫలితాలు

- డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబు

విశాలాంధ్ర - ఏర్పేడు: విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడితే ఉత్తమ ఫలితాలను సాధించవచ్చునని సంఘ సేవకులు, శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ వై. కోటేశ్వర బాబు అన్నారు. మంగళవారం మండలంలోని బండారుపల్లి, మునగల పాలెం, ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివే 83 మంది విద్యార్థిని, విద్యార్థులకు విద్యాసామాగ్రిని అందజేశారు. ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుల ద్వా రానే బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు. దాతల సహకారాన్ని సద్వినియోగం చేసు కొని ప్రతి విద్యార్థి, విద్యార్థిని రానున్న పది పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి పాఠ శాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో బండారుపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయులు నిర్మల్ కుమార్, మునగల పాలెం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజ వేలు, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించండి

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బాలకృష్ణ నాయక్

విశాలాంధ్ర- తిరుపతి : ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బాలకృష్ణ నాయక్ తెలియజేశారు. మంగళవారం సి మల్లవరం గ్రామ ఆరోగ్య కేంద్రం నందు104 వాహనమును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలకృష్ణ నాయక్ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న గ్రామాలకు వెళ్తున్నటువంటి 104 వాహనం ద్వారా ప్రజలకు ముందస్తు సమాచారాన్ని తెలియజేయడంతో పాటు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి వైద్యం అందించడంతోపాటు షుగర్, బిపి, వంటి వ్యాధులకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. అదేవిధంగా వ్యాధులపై కూడా అవగాహన కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. ప్రతి వారం నిర్వహిస్తున్న టువంటి డ్రై డే"ఫ్రైడే గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని వడదెబ్బ గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అందుబాటులో ఓ.ఆర్.ఎస్. అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో మురికి నీళ్ళు నిల్వ ఉండకుండా గ్రామీణ ప్రాంత ప్రజలు మురికి నీళ్లు నిలువ ఉండడం ద్వారా దోమలు వృద్ధి చెంది సీజనల్ వ్యాధులు డెంగు ,మలేరియా ,టైఫాయిడ్, బోదకాలు ,మెదడువాపు వంటి వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. సకాలంలో గర్భిణీ స్త్రీలను నమోదు వారికి సకాలంలో టీకాలు వేయడంతో పాటు అప్పటి పుట్టిన బిడ్డ నుంచి 15 సంవత్సరాలు లోపు పిల్లలందరికీ టీకాలు వేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు వైద్యాధికారి డాక్టర్ మురళీకృష్ణ, డాక్టర్ దీపక్ రెడ్డి, ఏ.ఎన్.ఎంలు పాల్గొన్నారు.

పౌష్టికాహారం పంపిణీ

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు బుధవారం ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు పౌష్టికా హారాన్ని డాక్టర్ ప్రసున్న, నెల్లూరు నెట్ వర్క్ పాజిటివ్ ప్రెసిడెంట్ ధనుర్ధ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు కడి వేటి చంద్ర శేఖర్ మాట్లాడుతూ ప్రతి నెల క్రమం తప్పకుండా డాక్టర్ సి. ఆర్ .రెడ్డి ఆరోగ్య సంజీవని అనే కార్యక్రమం ద్వారా డాక్టర్ జనార్దన్ రెడ్డి, డాక్టర్ రోహిణి సహకారాలతో నిర్వహి స్తున్న మన్నారు . ఈ కార్యక్రమంలో ప్రగతి సంస్థ సభ్యులు శ్రీనివాసులు , వాకాటి రామ్మోహన్ రావు, ప్రభాకర్ , రాము , మల్లికార్జున , యశ్వంత్, నాగరాజు , విజయ్ , శ్రవణ్ , కృష్ణ రెడ్డి , నాగేంద్ర , మౌల , హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాల్లో అక్రమ నాటుసారా నిషేధం

- శ్రీకాళహస్తి ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ లావణ్య

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : గ్రామమునందు అక్రమ నాటుసారాయి తయారీ విధానాన్ని, నాటుసారా సేవించువారిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని శ్రీకాళహస్తి ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ఐ లావణ్య అక్రమ నాటుసారాయి నిషేధంపై గ్రామాల్లో అవగాహన కల్పించారు. అసిస్టెంట్ కమిషనర్ ఎక్సైజ్ చిత్తూరు. వారి ఆదేశాల మేరకు శ్రీకాళహస్తి ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ వారు, వారి సిబ్బంది ఏర్పేడు మండలం బత్తెనయ్య ఎస్.టి కాలని గ్రామం నందు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము చేపట్టిన నవోదయం 2.0 కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం, గ్రామమునందు అక్రమ నాటుసారాయి తయారీ విధానాన్ని, నాటుసారా సేవించువారిని పూర్తిగా నిర్మూలించే దిశగా అడుగులు వేయుట కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. గ్రామమునందు గ్రామాధికారులు, ఎక్సైజ్ అధికారులు గ్రామస్తులకు అటువంటి అక్రమ నాటుసారాయి గురించి వాటి దుష్ప్రభావాలగురించి తెలియజేసి తయారీదారులను, సేవించువారిని పూర్తిగా మాన్పించుటకు అవగాహన కల్పించారు. శ్రీకాళహస్తి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇనస్పెక్టర్ ఐ.లావణ్య, ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్లు కె.భాస్కర్, కాళహస్తి హెడ్‌కానిస్టేబుల్స్ హరి కుమార్, మునికనన్, త్రిపురంద్రుడు, వెంకటసుబ్బయ్య, సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వీఆర్వో, స్కూల్ హెడ్ మాస్టర్, సర్పంచ్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

విద్యార్థులను మోసం చేస్తున్న నెట్ సెంటర్‌ను మూసివేయాలి

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు రెండో పట్ట ణంలోని మాలవ్య నగర్ లో ఉన్న వై ఆర్ ఇంటర్నెట్ సెంటర్ ను మున్సిపల్, రెవెన్యూ అధికారులు వెంటనే సీజ్ చేయాలని సిపిఐ గూడూరు నియోజ కవర్గ కార్యదర్శి జి శశికు మార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గూడూరు రెండో పట్టణంలో ఉన్న వై.ఆర్.నెట్ సెంటర్ లో విద్యార్థులకు, అనేక రకాల అలవాట్లు కు గురి చేస్తూ , నెట్ సెంటర్ వచ్చిన వారి నుండి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తూ, వారికి సరిగ్గా పనిచేయకుండా, బెది రిస్తూ, మా పని ఎందుకు చేయ లేదు అని కష్టమర్లు అడిగితే చేయను మీ ఇష్టం వచ్చిన చేసుకోకుండానే దురుసుగా సమాధానం చెబుతూ అనేక రకాల మాటలతో ఇబ్బం దులు గురి చేస్తూ ఉంటాడన్నారు. అదేవిధంగా ఓటర్ కార్డు పాన్ కార్డు ట్రైన్ టికెట్స్ అని చెప్పి మోసం చేస్తూ, విద్యార్థులను గవర్నమెంట్ ఉద్యోగా లు అప్పై చేస్తామని అన్ని రకాలుగా మోసం చేస్తున్నారన్నారు . ఈ నెట్ సెంటర్ పై అధికారుల తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఆటో డ్రైవర్లకు నష్టం కలిగే జీవో 21, 31లను రద్దుచేయాలి

- చిత్తూరులో ఆటో డ్రైవర్లు నిరసన

విశాలాంధ్ర- చిత్తూరు: ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారం కోసం ఏ పీ ఆటో డ్రైవర్స్ వర్కర్స్ ఫెడరేషన్ ఏఐటియుసి రాష్ట్ర సంఘం పిలుపుమేరకు చిత్తూరు జిల్లా ఆటో డ్రైవర్ యూనియన్ ఏఐటియుసి ఆధ్వర్యంలో చిత్తూరు మహాత్మా గాంధీ విగ్రహం వద్ద మంగళవారం ఆటో డ్రైవర్లు నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమానికి చిత్తూరు జిల్లా ఆటో డ్రైవర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మోహన్ నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా చిత్తూరు జిల్లా ఏఐటియుసి ఆటో డ్రైవర్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్.నాగరాజు,చిత్తూరు జిల్లా ఆటో డ్రైవర్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.విజయ్ కుమార్ లు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వేలాదిమంది యువకులు చదువుకొని డిగ్రీలు పొంది ప్రభుత్వ ఉద్యోగం రాక తన కుటుంబాన్ని పోషించుకోవడానికి ఆటో డ్రైవర్ వృత్తిని నమ్ముకొని జీవనం సాగిస్తున్న ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చొరవ చూపాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన 894 గెజిట్ నోటిఫికేషన్ రద్దు చేయాలి, కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీ ప్రకారం వాహన మిత్ర డ్రైవర్లకు 15 వేల రూపాయలు మంజూరు చేయాలి, ఆటో డ్రైవర్లకు భారీగా జరిమానాలు పెంచే నష్టం కలిగే జీవో నెంబర్ 21,31 ను రద్దు చేయాలి, ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి, ఆటో డ్రైవర్లకు వ్యక్తిగత ప్రమాద బీమా పాలసీ 10 లక్ష రూపాయలు చేయాలి, స్కూల్ బస్సులు నడిపే డ్రైవర్లకు కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఏఐటియుసి నగర కార్యదర్శి దాసరి చంద్ర, ఏఐటీయూసీ గౌరవ సలహాదారులు కే..మణి,ఏఐటీయూసీ నగర వర్కింగ్ ప్రెసిడెంట్ కె.రమాదేవి తో పాటు చిత్తూరు జిల్లా ఆటో డ్రైవర్స్ యూనియన్ కోశాధికారి పి రఘు, నాయకులు ప్రకాష్, ఉమాపతి,నూర్ భాషా యుగంధర్ నటరాజన్ కరీం భాషా,జయ రామన్,క్రాంతి,రామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ మహిళా వారోత్సవాలు దినోత్సవం

విశాలాంధ్ర - పుత్తూరు : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జరుపుకుంటున్న వారోత్సవాలలో భాగంగా ఈ రోజు ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం పుత్తూరు నందు "మై హెల్తీ ప్లేట్" మరియు చిరు ధన్యాల ప్రాముఖ్యత పైన అంగన్వాడి కార్యకర్తలకు అవగాహన కల్పించడం జరిగినది. పైన కార్యక్రమం లో టాటా ట్రస్ట్ కోఆర్డినేటర్ సంతోషి అంగన్వాడి కార్యకర్తలకు బ్యాలెన్స్ డైట్ గురించి వివరించారు ప్రాజెక్ట్ డైరెక్టర్ సంధ్య సూపర్వైజర్ మాట్లాడుతూ అంగన్వాడి కార్యకర్తలు అందరూ లబ్దిదారులకు బ్యాలెన్స్ డైట్ మరియు చిరుధాన్యాలు వినియోగం పైన అవగాహన కలిగించి వాటిని వాడేలా చూసుకోవాలి అని తెలియజేశారు కార్యక్రమం లో అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పి4 సర్వే పై అవగాహన కలిగి ఉండాలి

- జె ఎస్ డబ్ల్యూ ఎస్ తిరుపతి డిస్ట్రిక్ట్ ఆఫీసర్ నారాయణ రెడ్డి

విశాలాంధ్ర - గూడూరు: గూడూరు మండల పరిధిలోని పాలిచెర్ల గ్రామ సచివాలయాన్ని జెఎస్డబ్ల్యూఎస్ తిరుపతి డిస్ట్రిక్ట్ ఆఫీసర్ నారా యణ రెడ్డి తనిఖీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని తెలిపారు. అనంతరం పి4 సర్వే పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గూడూరు డి ఎల్ డి ఓ, ఏ వాణి , గూడూరు ఎంపీడీవో మధుసూదన్ రావు, పంచాయతీ సెక్రటరీ పెద్దమస్తానయ్య , తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో మహిళల భాగస్వామ్యం పెరగాలి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : క్రీడల్లో మహిళల భాగస్వామ్యం మరింత పెరగాల్సిన అవసరం ఉందని సిడిపిఓ శాంతి దుర్గ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవల్లో భాగంగా శ్రీకాళహస్తి సీడీపీఓ శాంతి దుర్గ ఆధ్వర్యంలో పట్టణంలోని ఐసిడిఎస్ ఆఫీస్ ప్రాంగణంలో అంగన్వాడీ కార్యకర్తలకు రన్నింగ్, మ్యూజికల్ చైర్స్, లెమన్ అండ్ స్పూన్, రంగోలి, సింగింగ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ మహిళలు క్రీడల్లో భాగస్వాములు కావాలన్నారు. క్రీడలు వలన మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయని తెలిపారు. అలాగే శరీరానికి సరైన వ్యాయమం లేకపోవడం వలన అనేక రుగ్మతలకు గురికావల్సి వస్తుందని, కావున ప్రతి ఒక్కరూ వ్యాయామంను ప్రతి రోజు అలవర్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపెర్వైజర్స్ న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు.

నాటు సారా అరికట్టడమే లక్ష్యం

విశాలాంధ్ర - పుత్తూరు: జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారులు అసిస్టెంట్ కమిషనర్ ఎక్సైజ్ చిత్తూరు. వారి ఆదేశాల మేరకు పుత్తూరు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ వారు. వారి సిబ్బంది నారాయణవనం మండలం కీళగరం గ్రామం నందు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము చేపట్టిన నవోదయం 2.0 కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం, గ్రామం నందు అక్రమ నాటుసారాయి తయారీ విధానాన్ని మరియు నాటు సారా సేవించువారిని పూర్తిగా నిర్మూలించే దిశగా అడుగులు వేయుటకు ఈ కార్యక్రమాలను చేయడం జరిగినది. గ్రామము నందు గ్రామాధికారులు మరియు ఎక్సైజ్ అధికారులు అయినా ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ శ్యామ్ ప్రసాద్, ఎక్సైజ్ సబ్-ఇన్స్పెక్టర్లు శివ ప్రసాద్, అమ్జాద్ బాషా గ్రామస్తులకు అటువంటి అక్రమ నాటు సారాయి గురించి వాటి దుష్ప్రభావాలగురించి తెలియజేసి తయారీదారులను మరియు సేవించువారిని పూర్తిగా మాన్పించుటకు ఈ కార్యక్రమం గ్రామస్తులు సహాయ సహకారాలు అందించాలని తెలిపారు ఎక్సైజ్ శాఖ అధికారులు సిబ్బందిలో చేపట్టడం జరిగినది.

రైల్వే స్టేషన్‌లో గుర్తుతెలియని వ్యక్తి మృతి

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : ఉదయం 6:50 గంటల సమయంలో సూళ్లూరుపేట రైల్వే స్టేషన్ ప్లాట్ఫారం నెంబర్ 1 పైన గల టికెట్ బుకింగ్ ఆఫీస్ వద్ద సుమారు 40 నుంచి 45 సంవత్సరాల మధ్య వయసు కలిగిన గుర్తు తెలియని మగ వ్యక్తి చనిపోయి ఉన్నాడు, అతనికి నిద్రలో హార్ట్ ఫెయిల్యూర్ అయ్యి ఉండవచ్చునని భావిస్తున్నాము అని సూళ్లూరుపేట జీఆర్పిపి. ఎస్.ఐ.వై. చెన్నకేశవ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు, మృతుని వద్ద ఎలాంటి ఆధారాలు లభించకపోవడంతో, అతని తల కింద ఉన్న బ్యాగులో దుస్తులు మాత్రమే ఉన్నవి, మృతదేహమును పోస్టుమార్టం నిమిత్తము సూళ్లూరుపేట ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించడమైనది, ఎవరైనా సమాచారం తెలిసిన యెడల ఈ క్రింద ఫోన్ నెంబర్లకు తెలపగలరు అని రైల్వే పోలీసులు తెలిపారు. 7013413616,7036043535.

కూటమి ప్రభుత్వం
స్మశానాల జీవో నెంబర్ 1235ను అమలుచేయాలి

విశాలాంధ్ర - పలమనేరు : ఎస్సీ,ఎస్టీలు పక్కా స్మశానాల కోసం పోరాటాల ద్వారా సాధించుకున్న జీవో నెంబర్ 1235 ను కూటమి ప్రభుత్వం ప్రతిష్టముగా అమలు చేయాలని జాతీయ మానవ హక్కులు మరియు అవినీతి నిర్మూలన సంస్థ జిల్లా అధ్యక్షులు డి.వి .మునిరత్నం డిమాండ్ చేశారు. అందులో భాగంగా మంగళవారం పలమనేర్ పట్టణంలోని మానవ హక్కుల కార్యాలయం నందు పార్థసారథి అధ్యక్షతన ఈ విషయంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడు తూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎస్సీ ఎస్టీ కులాలు పక్కా స్మశానాల లేక చనిపోయిన శవాలను కుంటలు చెరువులు,వంకల్లో పూడ్చుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో పెద్ద ఎత్తున ప్రజా సంఘాలు ఉద్యమించడంతో అప్పట్లో అధికారంలో ఉన్న ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జస్టిస్ పున్నయ్య కమిషన్ను ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. జస్టిస్ పున్నయ్య రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ గ్రామాలను పరిశీలించిన అనంతరం 360 పేజీలు నివేదికలో ఎస్సీ ఎస్టీల పై దాడులు, వివక్షత తో పాటు, స్మశానాలు లేక అవస్థలు పడుతున్న స్థితిగతులను సమర్పించారన్నారు. పున్నయ్య కమిషన్ సిఫారసులతోపాటు ఎస్సీ ఎస్టీ సంఘాలు ప్రతిఘటించడంతో మేలుకున్న ప్రభుత్వం జీవో నెంబర్ 1235 ను విడుదల చేసిందన్నారు. అయినా జీవో వచ్చినప్పటికీ ఎక్కడ కూడా దాన్ని అమలు పరచడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సమావేశాల్లో జీవో నెంబర్ పై అధికారులను నిలదీసిన వారిలో చీమకుట్టినంత చలనం లేకపోవడం దుర్మార్గమన్నారు. ప్రభుత్వ భూములను భూ ఆక్రమణదారులు దర్జాగా ఆక్రమించు కుంటుంటే చూచి చూడనట్లు వ్యవహరించే అధికారులు ఎస్సీ ఎస్టీలు స్మశానాల విషయంలో ఎందుకు మీనమేషాలు వేశారో కాలమే నిర్ణయిస్తుందన్నారు. ఎస్సీ ఎస్టీలకు చట్టాలు ఉన్నప్పటికీ వాటిని అమల పరచడములో ప్రభుత్వాలు, అధికారులు వైఫల్యం చెందారని మండి పడ్డారు. డివిజన్ కార్యదర్శి మణి, డప్పు కళాకారుల నాయకులు, గుర్రం. సుబ్రమణ్యం, యువజన అధ్యక్షులు సోము శేఖర్, మాట్లాడుతూ ప్రజల మెప్పు కోసం ప్రభుత్వాలు జీవోలు విడుదల చేస్తే సరిపోదని అవి అమలవుతున్నాయో లేదో తెలుసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని గుర్తు చేశారు. ప్రభుత్వం బాధ్యత రాహిత్యంగా వ్యవహరిం చడంతో అధికారులు కూడా అదే దారిలో ప్రయాణిస్తారన్నారు. ఇప్పటికైనా ఇదే ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం జీవో 12:35ను అమలు చేసి తన చిత్తశుద్ధిని నిరూపించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సరస్వతి, వరలక్ష్మి, సుమతి, సాంబశివ ,రామకృష్ణారెడ్డి,మురళి,చిన్న రాజన్న, వడివేలు, తో పాటు పదిమంది సభ్యులు పాల్గొన్నారు.

భూ మార్పిడికి అనుమతులు పొందాలి : ఆర్డీవో

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : వ్యవసాయ భూమిని వాణిజ్య లేదా నివాస ప్రయోజనాల కోసం ఉపయోగించాలంటే, భూ మార్పిడికి తప్పనిసరి అనుమతులు పొందాలని సూళ్లూరుపేట ఆర్డీఓ కిరణ్మయి పేర్కొన్నారు. మండలంలోని కాటూరు గ్రామంలో మంగళవారం సెటిల్మెంట్ భూమి మార్పిడికి దరఖాస్తు చేసుకున్న వ్యవ సాయ పొలాన్ని ఆర్డీవో కిరణ్మయి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడు తూ నేడు పట్టణీకరణ పెరుగుదల తో వ్యవసాయ భూమి నివాస వాణిజ్య మరియు పారిశ్రామిక ప్రాంతాలుగా మార్చడానికి దారితీస్తోం దన్నారు, ఈ దుస్థితి గ్రామీణ ప్రాంతాలకు కూడా విస్తరించడంతో వ్యవసాయ భూములు నివాస యోగ్యంగా మారిపోతున్నాయన్నారు. సారవంతమైన పొలాలు వ్యవసాయానికి ఉపయోగపడే భూమి నివాస ఆస్తిగా మార్చడం చట్ట విరుద్ధం అయినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న నిర్ణయాలకు తప్పనిసరి భూమార్పిడి చేయవలసి వస్తుందన్నారు, గ్రామంలోని సుమారు ఎ 1.95 సెంట్లు భూమి గృహ నిర్మాణానికి నివాస ఆస్తిగా మార్చడం అధికారులుగా పరిశీలించి ఉన్నత స్థాయి అధికారులకు నివేదిక అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సుబ్రమ ణ్యం, రెవెన్యూ ఇన్స్పెక్టర్ మించల నల్లయ్య, వీఆర్వో లు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన వివేకానంద విద్యార్థిని

విశాలాంధ్ర - పుత్తూరు : పుత్తూరు పట్టణం లోని వివేకానంద ఇంగ్లీష్ మీడియం పాఠశాల లో ఎనిమిదవ తరగతి విద్యార్థిని ఎస్ . అక్షయ హానిప్రియా తెలంగాణ రాష్ట్రం లోని నల్గొండ జిల్లాలో జరిగిన జాతీయ షూటింగ్ బాల్ చాంపియన్ షిప్ లో మూడవ స్థానం సాధించింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ డి . సదాశివం మాట్లాడుతూ సాధనతోనే మనం దేనినైనా సాధించగలుగుతామని తెలియజేస్తూ విద్యార్థిని, ఆయన విద్యార్థిని తల్లితండ్రులను అభినందించారు.

ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలి

- ప్రధాన కూడలిలో ఆటోలకు పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయాలి
- ఆటోలకు ఈ- చలానా నుండి మినహాయింపు ఇవ్వాలి
- ఏఐటియుసి గూడూరు నియోజక వర్గ అధ్యక్ష, కార్యదర్శులు ఎంబేటి చంద్రయ్య, నారాయణ

విశాలాంధ్ర - గూడూరు : ఆటో డ్రైవర్లు సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏఐటిసి నియోజక వర్గ అధ్యక్ష , కార్యదర్శులు ఎంబెటి చంద్రయ్య , నారాయణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా గూడూరు పట్టణంలోని టవర్ క్లాక్ సెంటర్ వద్ద ఏ. ఐ.టి.యు.సి ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లతో కలిసి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐటియూసి గూడూరు నియోజక వర్గ అధ్యక్ష , కార్యదర్శులు ఎంబేటి చంద్రయ్య , నారాయణ మాట్లాడు తూ పట్టణ ప్రధాన కూడలిలో ఆటోలకు పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయాలన్నారు. పాటలకు ఈ చలాన్ నుండి మినహా యింపు ఇవ్వాలని డిమాండ్‌చేశారు. రాపిడ్, ఓలా, ఉబర్ లను నిషేధిం చాలని పేర్కొన్నారు.. రవాణా రంగాన్ని పారిశ్రామిక రంగంగా గుర్తించాలన్నారు. జీవో నెంబర్ 21,31 రద్దు చేయాలి, అదేవిధంగా వాహన మిత్ర 15 వేల రూపాయలు ఇవ్వాలని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన జి ఆర్ ఎస్ 124(e) నోటిఫికేషన్ 8 94 నోటిఫికేషన్ డ్రైవర్లకు ఉపాధి లేకుండా చేసే 2023 నూతన మోటారు యాక్ట్ చట్టం 106(1)(2) ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. టాటా మ్యాజిక్ వ్యానులు కార్లు జీపులపై భారీగా పెంచిన రోడ్ టాక్స్ థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ గ్రీన్ టాక్స్ లేబర్ టాక్స్ టోల్గేట్ ఫీజులను 30 శాతానికి తగ్గించి డ్రైవర్ల పిల్లలకు విద్యా కానుక వెంటనే ఇవ్వాలన్నారు. ఆటో డ్రైవర్స్ అండ్ మోటార్ కార్మికులకు పీఎఫ్ ఈఎస్ఐ పెన్షన్ తో కూడిన సంక్షేమ బోర్డుఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ , సీపీఐ నియోజక వర్గ కార్యదర్శి శశి కుమార్ , సీపీఐ చిల్లకూరు మండల కార్యదర్శి రమేష్ , కృష్ణ ,కె. రాజా, ముని, శ్రీను, అంకయ్యా, ఆటో కార్మికులు అరవింద్, దశయ్య, సాయి, కార్తీక్, గిరి, కృష్ణయ్యా,తదితరులు పాల్గొన్నారు.

ఆటో కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

విశాలాంధ్ర - పాకాల : ఆటో కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఈఐటీయుసి జిల్లా కౌన్సిల్ మెంబర్ ప్రకాష్ డిమాండ్ చేశారు. మంగళవారం సాయంత్రం స్థానిక పట్టణంలోని బస్టాండ్ సమీపంలోని అమ్మ ఆటో స్టాండ్ వద్ద ప్రకాష్ ఆధ్వర్యంలో ఆటో కార్మికులు నిరసన కార్యక్రమం ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ ఆటో మోటార్ కార్మికులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలన్నారు. ప్రధాన కూడలిలో ఆటోలకి పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయాలని ఈ చలానా నుండి మినహాయింపు ఇవ్వాలన్నారు. రాపిడ్ ఓలా ఉబర్ నిషేధించాలని,రవాణా రంగాన్ని పారిశ్రామిక రంగంగా గుర్తించా లని ప్రభుత్వాన్ని కోరారు . జీవో నెంబర్ 21 31 రద్దు చేయడం తోపాటు వాహన మిత్ర

15000 ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన జి ఆర్ ఎస్ 124 నోటిఫికేషన్ విడుదల చేయాలని చెప్పారు.డ్రైవర్లకు ఉపాధి లేకుండా చేసే 2023 నూతన మోటార్ యాక్ట్ చట్టం 106 1/2ను రద్దు చేయాలని డ్రైవర్ పిల్లలకు విద్యా కానుక వెంటనే ఇవ్వాలని పిఎఫ్ ఈఎస్ఐ పెన్షన్ సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో అటో కార్మికులు రహీం ,గిరి,కేశవులు, హోసంస,హరి,వంశీ, చిన్ని తదితరులు పాల్గొన్నారు.

ఆస్టర్ నారాయణాద్రి ఆస్పత్రిలో క్లిష్టమైన డెలివరీ విజయవంతం - తల్లి బిడ్డ క్షేమం

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తిరుపతి ఆస్టర్ నారాయణాద్రి ఆస్పత్రిలో క్లిష్టమైన డెలివరీ విజయవంతం అయ్యి తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారని ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్ వైద్యులు తెలిపారు. మంగళవారం ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో గైనకాలజిస్ట్ డా.ఆర్.సృజన మాట్లాడుతూ 44 సంవత్సరాలు వయసుగల మహిళ రక్తం గడ్డలు కట్టడం,బి.పి ఎక్కువ ఉండడంలాంటి వివిధ రకాల ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతూ మా దగ్గరకి రావడం జరిగింది. ఆమె రక్తపోటు అసాధారణంగా వున్నట్లు గుర్తించాము.మూడో నెలలో సర్వైకల్ స్టిచ్ వేసినట్లు తెలిసింది.గర్భసంచి వదులుగా వుండటం వల్ల కొన్ని కుట్లు వేసి బిగుతుగా చేయవలసి వచ్చింది. గతంలో పలుమార్లు గర్భము నిలవకుండా పోయినట్లు కూడా గుర్తించాము.కనీసం రెండు సార్లు అబార్షన్ అయ్యిది.ఇలాంటి అనేక ఆరోగ్య సమస్యల వల్ల ఆమెకు దాదాపుగా 10 సంవత్సరాల నుండి సంతానం కలగలేదు.మా హాస్పిటల్ లో అన్ని స్పెషలిటీస్ అందుబాటులో ఉండడం వల్ల అందరు నిపుణుల సహాయ సహకారాలతో అన్ని సమస్యలని అధిగ మించి ఇటువంటి క్లిష్టమైన కేసును విజయవంతంగా పూర్తి చేయగలిగామని తెలిపారు. నియోనాటాలజిస్ట్ డా.లతీష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తల్లి గర్భంలో ఉన్నప్పటి నుండే సరైన పోషణ,ఆక్సిజన్ అందకపోవడం వల్ల శిశువు పెరుగుదల చాలా తక్కువగా ఉండడం,పుట్టిన శిశువు 1.6 కేజీ ఉండడం చేత శ్వాస తీసుకోవడానికి చాలా ఇబ్బంది పడేది,వెంటిలేటర్ సపోర్ట్ ద్వారా శ్వాస అందిచాము,శిశువు పేగుల్లో ఇన్ఫెక్షన్ ఉండడం రక్త స్రావం వల్ల తల్లి పాలు జీర్ణం చేసుకోలేకపోవడం,టోటల్ పేరెంటల్ న్యూట్రిషన్ సహాయంతో బేబీకి కావలసిన న్యూట్రిషన్ అందిం చాము,ఇన్ఫెక్షన్ ను కూడా ప్రభావంతంగా అరికట్టి,పాప పెరుగు దలకు కృషి చేసాము,కళ్ళకి వచ్చిన రెటినోపతి అనే సమస్యను కూడా సరైన సమయంలో గుర్తించి చికిత్స అందించారు.ఇప్పుడు బిడ్డ క్షేమంగా తల్లి సంరక్షణలో క్షేమంగా ఉంది. మంగళవారం డిశ్చార్జ్ చేస్తునందుకు సంతోషంగా ఉంది అని పేర్కొన్నారు.తల్లి బిడ్డ విభాగంలో నర్సులు,డాక్టర్ల సహకారంతో ఇది సాధ్యమైందని తెలిపారు.డా. వి. సునంద కుమార్ రెడ్డి, డైరెక్టర్, డెలివరీ ఎక్కడైనా జరుగవచ్చు, కానీ తల్లి లేదా పుట్టబోయే బిడ్డకు ప్రమాదం ఉంటే, అన్ని హాస్పిటల్స్‌లో చికిత్స అందించడం సాధ్యం కాదు. ఇలాంటి పరిస్థితుల్లో, కచ్చితంగా టెర్షియరీ కేర్ హాస్పిటల్ అవసరం అవుతుంది. కార్డియాలజీ, న్యూరాలజీ వంటి ప్రత్యేక వైద్య సహాయాలు కూడా అవసరమవుతాయి.ఇక్కడ ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్‌లో అన్ని వైద్య విభాగాలు అందుబాటులో ఉండడం,తల్లి-బిడ్డ విభాగంలో గైనకాలజిస్ట్, నియోనాటాలజిస్ట్, పీడియాట్రిషన్ వంటి వైద్యుల టీమ్ ఉండడం వల్లే ఇటువంటి విజయవంతమైన ఫలితాలు సాధ్యమవుతున్నాయి.డా. శ్రీధర్ ముని, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ మాట్లాడుతూ, ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్‌లో పటిష్టమైన తల్లి-బిడ్డ విభాగం ఉంది. హై రిస్క్ ప్రెగ్నన్సీ, కాంప్లికేటెడ్ కేసులకు, అన్ని స్పెషలిటీస్ ఒకే చోట అందుబాటులో ఉండడం వల్ల అత్యుత్తమ చికిత్స లభిస్తుంది.తల్లికి లేదా బిడ్డకు ఎటువంటి సమస్యలు ఉన్నా వాటిని అరికట్టగలిగే కంప్లీట్ టీమ్ ఉందని, అలాగే అందరికీ 4999/- ప్యాకేజీతో ప్రెగ్నన్సీ నుండి డెలివరీ వరకు సేవలు అందిస్తున్నాము. అదనంగా, 44000/- ప్యాకేజీతో డెలివరీకి కూడా అందిస్తున్నాం.ఈ అవకాశాన్ని, సదుపా యాలని అందరూ వినియోగించుకోగలరని కోరారు.డా.ఎస్.వి ప్రసాద్, మరో డైరెక్టర్, డా. అనంత్ పోజాల,పీడియాట్రిషన్,డా. పి. ప్రతిమ, చీఫ్ మెడికల్ సర్వీసెస్, కూడా ఈ విధానానికి సంబంధించిన తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

శ్రీసిటీ-ఐమాప్ పరిశ్రమచే తడ ఐటిఐలో తరగతి గదుల మరమ్మత్తులు, ఆధునీకరణ

విశాలాంధ్ర - తడ : శ్రీసిటీ ఫౌండేషన్ చొరవతో శ్రీసిటీలోని ఇండియా మెటల్ వన్ స్టీల్ ప్లేట్ ప్రాసెసింగ్ ప్రైవేట్ లిమిటెడ్ (ఐమాప్) పరిశ్రమ తడ ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో అధ్వాన్న స్థితిలో వున్న 3 తరగతి గదులకు మరమ్మత్తులు చేపట్టి ఆధునీకరించింది. తమ కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమాల్లో భాగంగా 7.5 లక్షల రూపాయలు ఇందుకోసం వెచ్చించింది. మరమ్మతులతో పాటు తరగతి గదుల్లో డెస్కులు, బల్లలు ఏర్పాటు చేశారు. మంగళవారం కళాశాల ఆవరణలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో శ్రీసిటీ డైరెక్టర్ (సీ ఎస్ ఆర్) నిరీషా సన్నారెడ్డి, ఐమాప్ ఉన్నతాధికారుల సమక్షంలో ఐమాప్ మేనేజింగ్ డైరెక్టర్ టయిజో ఇవామి లాంఛనంగా తరగతి గదులను కళాశాల ప్రిన్సిపాల్ దేవదానంకు అందచేశారు. ఈ సందర్భంగా ఇవామీ మాట్లాడుతూ, స్థానిక విద్యాసంస్థల మౌళిక సదుపాయాలను బలోపేతం చేయడానికి ఐమాప్ మరిన్ని కార్యక్రమాలు చేపడుతుందన్నారు. ఐమాప్ చొరవను అభినందించిన నిరీషా, శ్రీసిటీ ప్రత్యేక చొరవకు పరిశ్రమల చురుకైన భాగస్వామ్యం తోడై ఈ ప్రాంతంలోని ప్రభుత్వ విద్యా సంస్థల మౌళిక సదుపాయాలు చాలా వరకు మెరుగుపడ్డాయన్నారు. ఫలితంగా విద్యార్థులు నమోదు శాతం, విద్యా ఫలితాలలో మంచి పురోగతి వచ్చిందని చెప్పారు.కాగా, గడిచిన ఐదు సంవత్సరాలలో శ్రీసిటీ ప్రాంతంలో పలు ప్రభుత్వ విద్యా సంస్థల్లో తరగతి గదులు, మరుగుదొడ్లు, ఇతర వసతుల కల్పనకు ఐమాప్ సంస్థ తమ సీఎస్సార్ నిధులలో సుమారు కోటి రూపాయలు ఖర్చు చేసింది. ఇది కాకుండా, శ్రీసిటీ ఇండస్ట్రియల్ ఏరియా లోకల్ అథారిటీ (ఐలా) కు అంబులెన్స్ వితరణ, తిరుపతిలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో స్టీల్ టెస్టింగ్ కోసం యూనివర్సల్ టెస్టింగ్ మెషిన్, మూడు డిజిటల్ క్లాస్‌రూమ్‌ల ఏర్పాటు, జిల్లా అగ్నిమాపక శాఖలో వనరుల పెంపుకు నిధుల సాయం వంటి కార్యక్రమాలు చేపట్టింది.

గుడిమల్లం ఆలయాన్ని దర్శించిన యూనియన్ బ్యాంక్ మేనేజంగ్ డైరెక్టర్

విశాలాంధ్ర -ఏర్పేడు : భారతదేశం లోనే అతి పురాతమైన శివాలయం పరుశురామేశ్వర స్వామిని యూనియన్ బ్యాంక్ అఫ్ ఇండియా మేనేజంగ్ డైరెక్టర్ శ్రీమతి మునిమేకల మంగళవారం దర్శనం చేసుకున్నారని గుడిమల్లం ఆలయం మాజీ చైర్మన్ బత్తల గిరినాయుడు తెలిపారు. వారికి ఆలయ మాజీ చైర్మన్ బత్తలగిరి నాయుడు కార్య నిర్వహణ అధికారి కే రామచంద్రారెడ్డి పూర్ణకుంభ స్వాగతం పలికి స్వామి వారి యొక్క విశిష్టతను తెలియజేసి వారికి ప్రసాదాలు ఇచ్చి సత్కరించారు.ఈ కార్యక్రమంలో పాపాయినాడు పేట యూనియన్ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ ఆంజనే యులు , యూనియన్ బ్యాంక్ శ్రీకాళహస్తి బ్రాంచ్ మేనేజర్, మరియు జిఎం పాల్గొన్నారు.

గిరిజనులకి ఇంటి స్థలాలు పంపిణీ చేయాలి

- కొత్తపాలెం గ్రామస్తులు వినతి

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : మండలంలోని కొత్త పాళ్యం గిరిజనులకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలని సర్పంచ్ భర్త హరిప్రసాద్ మంగళవారం తహసిల్దార్ సుబ్రహ్మణ్యం కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామంలో గిరిజన కుటుంబాలు ఇంటి స్థలాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, గ్రామంలో కొంత భూమి వికలాంగులకు ఏర్పాటు చేశారు, మిగిలిన భూమిని గిరిజను లకి మంజూరు చేసే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఈయనతోపాటు గిరిజనులు గ్రామస్తులు పాల్గొన్నారు.

టిడిపి రాష్ట్ర కార్యదర్శి గుమ్మడిపూడి దశరచారికి బొజ్జల రిషిత రెడ్డి పరామర్శ

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బీసీ నాయకుడు గుమ్మడిపూడి దసరదాచారి అనారోగ్యంతో తిరుపతిలో ఓ ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నరు. సమాచారం తెలుసుకున్న స్థానిక శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితా రెడ్డి హాస్పిటల్ కి వెళ్లి పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు. అనంతరం గుమ్మ డిపూడి దసరాదాచారి అనారోగ్యం నుండి త్వరగా కోరుకోవాలని ఆకాంక్షించారు. బొజ్జల రిషితా రెడ్డి వెంట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రంగనేని చెంచయ్య నాయుడు నాయకులు. పలువురు టిడిపి నాయకులు పరామర్శించిన వారిలోఉన్నారు .

మెయిన్ రోడ్ నుంచి సబ్ రోడ్డుకు స్లోప్ చేయాలి

- ఆశా సంస్థ అధ్యక్షుడు జూలియన్ రాజు

విశాలాంధ్ర-రేణిగుంట: రేణిగుంట పట్టణంలోని జీఎం స్ట్రీట్ కు అనుసంధానంగా మెయిన్ రోడ్డుకు వెళ్ళే దారిలో పాఠశాలలు, హాస్పిటల్ ఉన్నందున నిత్యం రద్దీగా ఉండటంతో సబ్ రోడ్డు స్లోప్ చేయాలని ఆషా సంస్థ అధ్యక్షులు జూలియన్ రాజు మంగళవారం పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జూలియన్ రాజు మాట్లాడుతూ సబ్ రోడ్డు కన్నా ఎత్తు ఎక్కువగా ఉందని స్లోప్ చేయాలని, స్కూలుకు వెళ్లే చిన్నపిల్లలు నిత్యం పడుతున్నారని తెలిపారు. పంచాయతీ అధికారులు చొరవ తీసుకొని సమస్యను పరిష్కరించాలని కోరారు.

చెవిరెడ్డిపై పులివర్తి సుధారెడ్డి ఫైర్

- అవినీతిపై బహిరంగ చర్చకు రావాలంటూ సవాల్

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి పంచాయతీ కార్యదర్శి మహేశ్వరయ్య నుండి 50లక్షల రూపాయలు లంచం తీసుకున్నారంటూ సాక్షి ప్రతికలో మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి రాయించారని ఆయనపై మంగళవారం టీడీపీ మహిళా నేత పులివర్తి సుధారెడ్డి నిప్పులు చిమ్ముతూ సవాల్ విసిరారు. పార్టీ క్యాడర్‌తో చంద్రగిరి టవర్ క్లాక్ చేరుకొని చెవిరెడ్డి భాస్కం రెడ్డికి ఆమె ఫోన్ చేశారు. చెవిరెడ్డి స్పందించక పోవటంతో ఘాటుగ విమర్శించారు. ఈ సందర్భంగా సుధారెడ్డి మాట్లాడుతూ గత ఐదేళ్లలో వైసిపి హయాంలో అన్ని అవినీతి, అక్రమాలే రాజ్యమేలాయని నేను లంచాలు తీసుకున్నట్లు సోషియల్ మీడియా వేదికగా దుష్ప్రచారం చేస్తున్నాం న్నారు. చెవి అన్నా మీకు నా సవాల్ అంటూ అవినీతి, అక్రమాలకు కేరాఫ్ చెవిరెడ్డి కుటుంబమని చెవి అన్నా నాపై చేసిన ఆరోపణలను నిరూపించగలవా అని సవాల్ విసిరారు. నాపై నిరాధారణమైన ఆరోపణలు చేయిస్తున్నావు, మీ వైసీపీ ప్రభుత్వంలో మహిళలకు ఇచ్చే గౌరవం ప్రతి ఒక్కరికి తెలుసు, నేను, నా భర్త ప్రజాసేవకే అంకితమయ్యాం, చంద్రగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడం మాత్రమే మా కుటుంబానికి తెలుసని తెలిపారు. మీలాగా నియోజకవర్గ ప్రజల ఆస్తులను దోచుకుని, దాచుకోలేదని మీ కుటుంబ సభ్యుల పేరిట సుమారు 400 ఎకరాలు కబ్జా చేసిన విషయం సాక్షాదారాలతో సహా నిరూపిస్తున్నానని ఆరోపించారు. గతంలో ఎమ్మెల్యేగా, ప్రభుత్వ విప్‌గా, తుడా ఛైర్మన్‌గా ఉండి అక్రమంగా కోట్ల రూపాయలు సంపాదించారో చెవిరెడ్డి అక్రమ ఆస్తుల వివరాలు నా దగ్గర ఉన్నాయన్నారు. నేను అవినీతికి పాల్పడ్డానని ఆధారాలు ఉంటే టవర్ క్లాక్ దగ్గరకు తీసుకు రండని డిమాండ్ చేశారు. చంద్రగిరి టిడిపి కార్యకర్తలందరు స్వశక్తితో కష్టపడి ఆస్తులను సంపాదించుకున్నారు. చంద్రగిరి టిడిపి నాయకులు, కార్యకర్తలపై అవినీతి ఆరోపణలు చేయడం కరెక్ట్ కాదని తెలిపారు. చెవిరెడ్డి అక్రమాస్తులపై ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేస్తానన్నారు. నీలో మార్పు రాకుండా మాపై ఇలాగే దుష్ప్రచారం చేస్తే తుమ్మలగుంటలోనే నీ ఇంటి వద్దకే వస్తామని హెచ్చరించారు. గంజాయి అమ్ముకుని అన్యాయంగా అక్రమంగా డబ్బులు సంపాదిస్తున్న మీకు మహిళల పట్ల గౌరవం ఎక్కడుంటుందన్నారు. సాక్షి రాతలే నిజాలైతే మీ తలరాతలు ఇలా ఉండేవి కాదు కదా అని ఎద్దేవా చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ సుబ్బరామిరెడ్డి గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటింటా చెత్తను సేకరించండి: డీఎల్‌పీవో రవి

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ: చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రాలు మళ్లీ అందుబాటులోకి రానున్నాయి గ్రామాల్లో చెత్తను సేకరించి సంపద కేంద్రాలకు తరలించి చర్ల చేపట్టాలని డీఎల్పిఓ రవి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో మంగళవారం సర్పంచులకు పంచాయతీ కార్యదర్శులకు చెత్త సేకరణపై సమీక్ష సమావేశం ఎంపీడీవో త్రివిక్రమ్ రావు అధ్యక్షుడు నిర్వహించారు, సందర్భంగా డి ఎల్ పి ఓ రవి మాట్లాడుతూ గ్రామాలలో పారిశుధ్య కార్మికుల ద్వారా తడిచెత్త, పొడిచెత్త వేరుచేసే మూడురకాల బుట్టలను అందజేసే విధానాన్ని సర్పంచ్ లు గ్రామంలో దృష్టి పెట్టాలన్నారు. తడి పొడి చెత్తని వేరు చేయాలి తడి చెత్తతో ఎరువు తయారి, పొడి వ్యర్థాల్లో ప్లాస్టిక్ కాగితాలు ఇనుము ఇతరత్రా వ్యర్థాలు చెత్తను తొలగించి, వర్మి కంపోస్ట్ కి ఉపయోగపడే విధంగా చెత్త కేంద్రాలను అందుబాటులోకి తీసుకురావాలన్నారు. గ్రామంలో ఎక్కడా కూడా డ్రైనేజీలో చెత్త నిల్వ లేకుండా చూడాలని ఆదేశించించారు. పబ్లిక్ కుళాయిలు లీకేజీలు లేకుండా అరికట్టి నీటిని వృదా కాకుండా చూడాలన్నారు. అనంతరం గ్రామంలో ఉన్న చెత్తనుండి సంపదను తయారుచేసే పద్ధతిని ఏర్పాటు చేయాలన్నారు. చెత్త నుండి సేంద్రీయ ఎరువును తయారు చేయాలి వీటిని రైతులకు సరఫరాచేసే విధానాన్ని, పద్ధతులు అందుబాటులో తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు పాల్గొన్నారు.

అసత్య ఆరోపణలు మానుకోకుంటే ఊరుకోం

- చెవిరెడ్డి ఇంటి ముందు శాంతియుత నిరసన తెలుపుతాం
- టీడీపీ నాయకులు

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి మాజీ శాసనసభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ప్రస్తుత ఎమ్మెల్యే పులివర్తి నాని ఆయన కుటుంబ సభ్యులపై అసత్య ఆరోపణల మానుకోకుంటే తుమ్మలగుంట లోని ఆయన ఇంటి ముందు శాంతియుత నిరసన తెలుపుతామని తెలుగుదేశం పార్టీ నాయకులు హెచ్చరించారు. చంద్రగిరి పంచాయితీ కార్యదర్శి మహేశ్వరయ్య చంద్రగిరికి బదిలీ పై రావడానికి పులివర్తి సుధా రెడ్డికి 50లక్షలు లంచం ఇచ్చినట్లు సాక్షి పేపర్లో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి రాయించారని కౌంటర్ గా మంగళవారం పులివర్తి సుధారెడ్డి చంద్రగిరి బస్టాండ్ కూడలిలో నిరూపించాలంటూ డిమాండ్ చేసి సవాల్ విసిరారు. తదనంతరం చంద్రగిరి తెలుగుదేశం పార్టీ శ్రేణులు పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి అభివృద్ధికి అడ్డుపడే ప్రయత్నాలను చెవిరెడ్డి మానుకోవాలని హితవు పలికారు. పులివర్తి నాని, వారి కుటుంబ సభ్యులు ఏ రోజూ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుటుంబంలోని మహిళల జోలికి వెళ్లలేదని అలా కాకుండా అనవసరంగా నాని ఎదుగుదలను చూసి ఓర్వలేక చెవిరెడ్డి ఇలా చౌకబారు పనులకు పాల్పడటం సమంజసం కాదని హితవు పలికారు. సాధారణ ఎన్నికల తర్వాత నానిపై చెవిరెడ్డి చేసిన అవినీతి ఆరోపణలను నిరూపించాలని అప్పట్లో శ్రీ మూలస్థాన ఎల్లమ్మ ఆలయం వద్ద సత్య ప్రమాణానికి పిలిచినా చెవిరెడ్డి రాలేదని పార్టీ సీనియర్ నాయకుడు మొక్కల కుమార్ రాజారెడ్డి ఆరోపించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు కూడా కాలేదని ఎమ్మెల్యే నాని అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్నారని ఈ ఎనిమిది నెలల కాలంలో ఎంతమంది అధికారుల వద్ద లంచం తీసుకొని వారిని బదిలీ చేశారో చెప్పాలని తిరుపతి రూరల్ మండలం అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు. చంద్రగిరి పంచాయతీ కార్యదర్శి మహేశ్వరయ్య, చెవిరెడ్డి మనిషేనని అతని కాలంలోనే ఎక్కువగా పని చేశారని అతనిపై ఏసీబీ దాడులు చేస్తే ఏసీబీ వాళ్ళు ఏమైనా పులివర్తి సుధారెడ్డికి 50 లక్షలు ఇచ్చినట్లు మీకు చెప్పరా అని చిత్తూరు పార్లమెంటు ఉపాధ్యక్షులు గౌస్ బాషా అన్నారు. మచ్చలేని మా నాయకుడు పులివర్తి నాని లేదా ఆయన కుటుంబ సభ్యులపై మరొక పర్యాయం అసత్య ఆరోపణల ను చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని తగిన మూల్యం చెల్లించాల్సి ఉంటుందని మండల అధ్యక్షులు పల్లినేని సుబ్రహ్మణ్యం నాయుడు హెచ్చరించారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సబ్సిడీ రుణాలకు ఇంటర్వ్యూలు

విశాలాంధ్ర - పాకాల: పాకాల మండలంలో బీసీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాల కొరకు మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని వివిధ బ్యాంకుల మేనేజర్లు పాల్గొని అభ్యర్థులను ఎంపిక చేశారు. సబ్సిడీ రుణాల కొరకు 511 మంది దరఖాస్తు చేసుకోగా నేటి ఇంటర్వ్యూలకు 392 మంది హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అరుణ, సిబ్బంది పాల్గొన్నారు.

హైస్కూల్లో సందర్శించిన ఫుడ్ కార్పొరేషన్ ఛైర్మన్

విశాలాంధ్ర - పెనుమూరు: మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను రాష్ట్ర ఆహార సంస్థ అధ్యక్షులు విజయ్ ప్రతాప్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భ ంగా మంగళవారం ఉదయం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు వంట గదిని వంట చేస్తున్నటువంటి పని మను షులను పరిశీలించి వంటలు ఎలా చేస్తు న్నారు ఆహారం నాణ్యతగా ఉందా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు అలాగే కొంతసేపు విద్యార్థులతో సమావేశమై వారికి సూచనలు సలహాలు ఇవ్వడం చేశారు పెనుమూరు పాఠశాలలో ఆహారం నాణ్యతగా ఉందని సంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పాం:శాల హెచ్ఎం యామిని తాసిల్దార్ శ్రావ ణ్ కుమార్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

బంగారమ్మకు ప్రత్యేక అభిషేకాలు



విశాలాంధ్ర - కార్వేటినగరం: కార్వేటినగరం గ్రామ దేవత శ్రీ బంగారమ్మ ఆలయంలో మంగళవారం ఉదయం ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం వివిధ రకాలైన పుష్పాలను అమ్మవారికి అలంకరించి భక్తులకు సర్వదర్శనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు ఆలయంలో పొంగళ్ళు పెట్టి మొక్కుబళ్ళు తీర్చుకున్నారు. వివిధ గ్రామాల నుండి అమ్మవారిని దర్శించు కున్నారు. భక్తులకు అమ్మవారి తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కే ప్రసాద్, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, భక్తులు పాల్గొన్నారు.

సారా తయారీకి బెల్లం విక్రయిస్తే కేసులు

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణంలోని వర్తక వ్యాపార సంఘాలతో ఎక్సైజ్ సీఐ సురేష్ రెడ్డి మంగళవారం రోజున సమావేశం కావడం జరిగింది ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ సారా తయారీకి ఉపయోగించే బెల్లంను వ్యాపారస్తులు విక్రయించరాదని తెలియజేశారు ఇదివరకే సారా తయారీకి బెల్లం ను ఇవ్వకూడదని పట్టణంలో నిషేధించడం జరిగిందన్నారు అయినాను వ్యాపారస్తులు డబ్బే ప్రధానంగా భావించి బెల్లం విక్రయిస్తున్నారన్నారు ఇప్పటికైనా బెల్లం విక్రయించడాన్ని మానుకోవాలని హెచ్చరిస్తున్నామన్నారు అదే రీతిలో ముందుకు వెళితే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు అనంతరం ఆయన వారి సిబ్బందితో కలిసి పట్టణంలోని పలు దుకాణాల్లో వ్యాపారస్తులకు కరపత్రాలు పంపిణీ చేసి సారా తయారీకి బెల్లం విక్రయించరాదని అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో వ్యాపారస్తులు పాల్గొన్నారు.

జీవవైవిధ్యంపై అవగాహన

విశాలాంధ్ర - గూడూరు: స్థానిక ఎస్‌కేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిపార్ట్మెంట్ ఆఫ్ జువాలజీ ఆధ్వర్యంలో మంగళవారం జీవవైవిధ్యం పైన అతిథి ఉపన్యాసం ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా డీకేడబ్ల్యూ కాలేజీ, నెల్లూరు జువాలజీ అధ్యాపకు రాలు డాక్టర్ సీహెచ్ లలిత కుమారి జీవవైవిధ్యం పరిరక్షణపైన విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానవ వికృత చర్యల వల్ల వన్య ప్రాణులకు హాని కలుగుతుందని వాటిని సంరక్షించుకోవాల్సిన అవసరం ఉందని వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శివప్రసాద్ మాట్లాడు తూ ప్రకృతి ప్రసాదించిన జీవవైవిధ్యం ప్రకృతి సమ తౌల్యానికి దోహదపడుతుందని, వన్యప్రాణుల పరిరక్ష ణ, కనుమరుగైపోతున్నటువంటి వివిధ జీవజాతులను నిలబెట్టుకోవాల్సి నటువంటి బాధ్యత సమాజంలోని ప్ర తి ఒక్కరి మీద ఉందని పేర్కొన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ విజయమహేష్, రెడ్ రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్ డాక్టర్ పీర కుమార్, అధ్యాపకులు శ్రీధర్ శర్మ, కిరణ్మయి, ఎన్విసి ప్రోగ్రాం ఆఫీసర్ మెమూన్, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ నారాయణరాజు, లక్ష్మి హిమబిందు, రవిరాజు, శైలజ, సుందరమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

పోషకాహారంతోనే మెరుగైన ఆరోగ్యం

● సిడిపిఓ పద్మ సునంద

విశాలాంధ్ర - కార్వేటినగరం: పోషకాహారం తినడం వల్ల ఆరోగ్యకరంగా ఉంటారని ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ పద్మ సునంద అన్నారు. మంగళవారం కార్వేటినగరం ప్రాజెక్టు కార్వేటినగరం మండలం కొల్లా గుంట అంగన్వాడి కేంద్రం నందు మహిళ దినోత్సవం వారోత్సవాల భాగంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో మునగాకు ఎక్కువగా లభిస్తుందని వాటిని తినడం వల్ల ఆరోగ్యకరంగా ఉంటారని గర్భవతులకు బాలింతలకు సూచించారు. అదేవిధంగా శారీరిక వ్యాయామం గురించి గర్భవతులకు, బాలింతలకు, యుక్త వయసు బాలికలకు అవగాహన కల్పించారు. యోగ ఆసనాలు వలన ఆరోగ్య ప్రయోజనాలు గురించి వారికి క్లుప్తంగా వివరించడం జరిగింది. అదే విధంగా బాల్యవివాహాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పర్యవేక్షకులు షామిని, ఇందిరా, వల్లెమ్మ, పాల్గొన్నారు.

కార్యాలయానికి రారు.. తలుపులు తెరవరు

• సత్యవేడు ఐసిడిఎస్ శాఖ అధికారుల తీరిది

విశాలాంధ్ర - సత్యవేడు: సత్యవేడు స్త్రీ శిశు సంక్షేమ శాఖ సంక్షేమశాఖ కార్యాలయం ఎప్పుడూ తాళాలతో దర్శనమిస్తోంది. పనివేళలో కూడా ఐసిడిఎస్ అధికారులు కార్యాలయానికి రాకపోవడంతో తలుపులు తెరవని పరిస్థితి ఏర్పడుతుంది. కార్యాలయంలో పనిచేస్తున్న అధికారులు క్యాంపుల పేరుతో విధులకు డుమ్మా కొడుతున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం కార్యాలయంలో ఐసిడిఎస్ అధికారినిగా దేవకుమారి పనిచేస్తుండగా సూపర్వైజర్లుగా చెంచు లక్ష్మి, జ్యోతి, యమున, శిల్ప, అటెండర్గా శివ పనిచేస్తున్నారు. దీంతోపాటు డేటా ఎంట్రీ ఆపరేటర్ కూడా పనిచేస్తున్నారు. అయితే ఐసిడిఎస్ శాఖలో పనిచేస్తున్న వారు వారానికి రెండు రోజులు కూడా కార్యాలయానికి రావడం గగనం అవుతుంది. సత్యవేడు ఐసిడిఎస్ పరిధిలో బుచ్చినాయుడు కండ్రిగ, వరదయ్య పాలెం, సత్యవేడు మండలాలకు సంబంధించి దాదాపు 170అంగన్వాడీ కేంద్రాలు నడుస్తోంది. అయితే ముఖ్యంగా సూపర్వైజర్లు వారి పరిధిలోని అంగన వాడి కేంద్రాలను సందర్శించి పిల్లల హాజరు, వారికి అందుతున్న పౌష్టికాహారం, గర్భిణులకు, బాలింతలకు పాలు, గుడ్లు, పౌష్టిక ఆహారం కిట్లను సక్రమంగా అందేలా పర్యవేక్షించాల్సిన బాధ్యత ఉంది.అయితే పలు అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల హాజరు శాతం తగ్గిపోతున్నట్టు ఆరోపణ వినిపిస్తున్నాయి. రికార్డులలో నమోదు ప్రకారం అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలు కనిపించడం లేదన్న ప్రచారం జరుగుతుంది. ఇదేగాక ప్రస్తుతం కార్యాలయంలో అటెండర్గా పనిచేస్తున్న శివ తరచూ విధులకు డుమ్మా కొట్టడంతో కార్యాలయం భీగాలతోనే దర్శనమిస్తోంది. పైగాడేటా ఎంట్రీ ఆపరేటర్ సైతం చుట్టపు చూపుగా ఎప్పుడో ఒకసారి కార్యానికి వచ్చి పోతుండడం సర్వసాధారణంగా మారిపోయింది.ఈ నేపథ్యంలో ఐసిడిఎస్ కార్యాలయం తలుపులు తెరిచే నాథులు కరువయ్యారు. ఐసిడిఎస్ సంబంధించిన పనుల కోసం ఎవరైనా వచ్చిన నిరీక్షించే పరిస్థితి లేకపోలేదు. అధికారులు ఎప్పుడు వస్తారో ఎప్పుడు పోతారు అన్నది అంతు చిక్కడం లేదు.దీనిపై ఐసిడిఎస్ అధికారిని దేవకుమారిని వివరణ కోరగా విధులకు సక్రమంగా హాజరు కావాలని ఇప్పటికే అటెండర్ను కోరడం జరిగింది అన్నారు.అయితే విధులకు డుమ్మా కొడితే సరెండర్ చేస్తామని స్పష్టం చేశారు. డేటా ఎంట్రీ ఆపరేటర్ విధులకు రాకపోయిన ఆయనకు అప్పగించిన పనులు పూర్తి చేస్తున్నారన్నారు.ఏది ఏమైన దీనిపై ఉన్నతాధికారులు స్పందించి విధులకు డుమ్మా కొడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవడంతో పాటు కార్యాలయం పనిచేసేలా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

ప్లాస్టిక్ కవర్లు విక్రయిస్తున్న దుకాణాలపై దాడులు!

విశాలాంధ్ర - పుంగనూరు: మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు మున్సిపల్ ఏఈ కృష్ణవేణి ఆధ్వర్యంలో పట్టణంలోని పలు దుకాణాల్లో ప్లాస్టిక్ నిషేధంపై దాడులు నిర్వహించడం జరిగింది. ఈ దాడులలో ప్లాస్టిక్ కవర్లు విక్రయిస్తున్న వారి నుండి ప్లాస్టిక్ను స్వాధీనం చేసుకోవడం జరిగింది దాదాపు లక్షల్లో ఈ ప్లాస్టిక్ కవర్లు రోజు విక్రయిస్తున్నట్లు గుర్తించడం జరిగింది విక్రయిస్తున్న దుకాణదారులకు 5600 రూపాయలు జరిమానా విధించడం జరిగింది ఈ సందర్భంగా ఏఈ కృష్ణవేణి మాట్లాడుతూ పట్టణంలో ప్లాస్టిక్ నిషేధించడం జరిగిందని ఎన్నో మార్లు సాంకేతిక మధ్యమాలు ద్వారా మీడియా ద్వారా ప్రజలకు తెలియజేసినప్పటికీ ప్రజలు మాత్రం ప్లాస్టిక్ విక్రయిస్తున్నారన్నారు ఇలా ప్లాస్టిక్ విక్రయించినట్లయితే ఒకసారి జరిమానా విధించడం జరుగుతుందని మరల మా దాడుల్లో దొరికినట్లయితే వారి వ్యాపార లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందని హెచ్చరించడం జరిగింది ఇప్పటికైనా పట్టణ వ్యాపారస్తులు స్వచ్ఛందంగా ప్లాస్టిక్ నిషేధానికి సహకరించాలని కోరుతున్నామన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

ఏపీ పీజీ సెట్ను రద్దు చేయండి: ఎస్ఎఫ్ఐ

విశాలాంధ్ర - సూళ్లూరుపేట: రాష్ట్ర వ్యాప్తంగా సెట్ను రద్దు చేయాలనీ మంగళవారం విద్యార్థి సంఘాలు తలపెట్టినటువంటి తిరుపతి జిల్లా యూనివర్సిటీ పరిధిలో ఉన్న డిగ్రీ విద్యాసంస్థల బంద్ ను సూళ్లూరుపేట గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో, ప్రతిభ డిగ్రీ కళాశాలలో బంద్ను విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా సహాయ కార్యదర్శి తేరే సూర్య మాట్లాడుతూ ఏపీ పీజీ సెట్ను రద్దు చేయాలని కోరుతున్నామన్నారు. జిల్లా కార్యవర్గ సభ్యులు నాగరాజు, సుమన్, జిల్లా కార్యవర్గ సభ్యులు నరేంద్ర పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

శ్రావణ్ (ఫైల్)

విశాలాంధ్ర - కార్వేటినగరం: రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని కొల్లాగుంట చెక్పోస్టు వద్ద మంగళవారం వేకువ జామున చిత్తూరు–పుత్తూరు జాతీయ రహదారిపై చోటు చేసుకుంది. ఏఎస్.ఐ ముని కృష్ణ కథనం మేరకు వివరాలిలా.. మండలంలోని ఆళత్తూరు గ్రామానికి చెందిన ఈశ్వర్ ఆచారి, మెనెమ్మ కుమారుడు. శ్రావణ్(25) అదే గ్రామానికి చెందిన చెన్నకేశవ(21)తో కలిసి సోమవారం రాత్రి ఇదే మండలంలోని కొల్లాగుంట గ్రామంలో తన స్నేహితుని పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొని రాత్రి ఒంటి గంట సమయంలో స్వగ్రామానికి తిరుగు ప్రయాణ మైయ్యారు. ఇంతలో కొల్లా గుంట చెక్పస్టు వద్ద శ్రావణ్ ప్రయాణిస్తున్న ద్విచక్రవాహనాన్ని వెనుక నుంచి వస్తున్న ద్విచక్రవాహనం వేగంగా వచ్చి ఢీ కొనడంతో శ్రావణ్ అక్కడికక్కడే మృతి చెందాడు. ద్విచక్రవాహనంలో వెనుక ఉన్న చెన్నకేశవులుకు తీవ్రగాయాలు కావ డంతో అతనిని తిరుపతి రుయాకు తరలించారు. ఆతని పరిస్థితి కూడా విషమంగా ఉన్నట్లు పేర్కొన్నారు. వెనుకవైపు నుంచి ద్విచక్రవాహనాన్ని ఢీ కొన్న వ్యక్తి రంజిత్ గా గుర్తించామని అతను వాహనాన్ని ప్రమాద స్థలంలో వదలి పరారీ అయ్యాడని అతనికోసం గాలిస్తున్నట్లు ఏఎస్ఐ తెలిపారు. శ్రావణ్కు గత ఆరు నెలల క్రితం శ్రావణ్ స్వగ్రామమైన ఆళత్తూరు గ్రామానికి చెందిన పరందామ ఆచారి కుమార్తె రోహిణి(21)తో వివాహమైంది ఆకస్మికంగా రోడ్డు ప్రమాదంలో భర్త మృతి చెందడంతో కన్నీమున్నీరుగా విలపిస్తున్న రోహిణిని చూసి కంట తడిపెట్టని వారు లేరు. దీంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. శ్రావణ్ మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పుత్తూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి కేసు ధర్యాప్తు చేస్తున్నారు.

ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

- కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వాహన మిత్ర కింద 15000 ఇవ్వాలి
- పెట్రోల్ డీజిల్ను జిఎస్టి పరిధిలోకి తేవాలి
- ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య డిమాండ్

విశాలాంధ్ర - పుత్తూరు: నగరి ఈరోజు ఆటో వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సమితి కేఐటిసి అనుబంధం పిలుపుమేరకు నగరిలో ఆటో కార్మికులు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు శేఖర్ ప్రకాష్ ఏసు రవి అధ్యక్షతన అంబేద్కర్ విగ్రహం నుంచి ర్యాలీగా ఆర్టీవో కార్యాలయం వరకు వెళ్లి ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాకు ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య, ఏఐట యుసి సీనియర్ నాయకులు వెలన్ ,ట్యాక్సీ యూనియన్ నాయకుల భాష మాట్లాడుతూ ఈరోజు అధికారంలో వచ్చిన కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఆటో టాక్సీకి డ్రైవర్లకి అధికారులు వచ్చిన వెంటనే 15000 వాహన మిత్ర కింద అర్హులైన అందరికీ వేస్తామని చెప్పి 9 నెలలు కావస్తున్నా ఇంతవరకు అమలు కాలేదు. దేశవ్యాప్తంగా ఆటో డ్రైవర్లు కోట్లాదిమంది ఉన్నప్పటికీ ఆటో కార్మికుల సంఖ్య సంక్షేమం కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలంటే దేశవ్యాప్తంగా పోరాటం చేస్తున్నారు మన రాష్ట్రంలో కూడా ప్రభుత్వం కార్మికుల శ్రేయస్సు వాళ్ల కుటుంబ సంక్షేమం కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు కార్మికులకు నష్టపరిచే జీవో నెంబర్ 21 జీవో నెంబర్ 31 రద్దు చేయాలని ఎఫ్సి చేసుకోవడం ఇన్సూరెన్స్ కట్టుకోవడం లైసెన్సులు తీసుకోవడానికి అనుగ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం దేశంలో ఉన్నటువంటి ప్రతి వస్తువు పైన ఆఖరికి మనం తినే తిండికి హోటల్ లో కూడా జిఎస్టిని పెట్టడం జరిగింది. కానీ ప్రతి సరుకు పైన జిఎస్టి విధించిన కేంద్ర ప్రభుత్వం డీజిల్ పెట్రోల్ ధరలను మాత్రం ఎందుకు జిఎస్టి పరిధిలోకి తీసుకురాలేదు కేంద్ర ప్రభుత్వం చెప్పాలి మన చుట్టుపక్కల ఉన్న తమిళనాడు కర్ణాటక రాష్ట్రంలో మన రాష్ట్రం కంటే పది రూపాయలు తక్కువ కేసులు పెట్రోల్ దొరుకుతున్నది. పక్క రాష్ట్రాల్లో డీజిల్ పెట్రోల్ ధరలు తక్కువని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు గగోలు పెట్టిన ప్రతిపక్ష నాయకులు ఇప్పుడు అధికారం వచ్చిన తరువాత డీజిల్ పెట్రోల్ ధరలు ఎందుకు తగ్గించలేదు చెప్పాలి. డీజిల్ పెట్రోల్ ధరలు తగ్గిస్తే నిత్యవసర ధరలు కూడా తగ్గుతాయి అందరికీ ధరలు అందుబాటులో విధంగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు అనంతరం ఆటో కార్మిక సమస్యల పైన ఆర్టీవో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్టీవో మాట్లాడుతూ మీ డిమాం డ్లను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య కేఐటిసి సీనియర్ నాయకుల వేలన్ ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు భాషా విజయ్ కుమార్ రవి ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు శేఖరు ప్రకాష్ ఏసు లాజర్ అయ్యప్ప హరి రవి ఆర్ముగం మనీ నాగభూషణ్ రెడ్డి మనీ విజయ్ ఆటో కార్మికులు పెద్ద ఎత్తున తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలి

జిల్లా ప్రధాన న్యాయమూర్తి

విశాలాంధ్ర-చిత్తూరు: ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి భీమారావు పేర్కొన్నారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం చిత్తూరు రూరల్ మండలం, అనంత పురం గ్రామం నందు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి భారతి, కర్మాగారాల డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్, రామకృష్ణ రెడ్డి, కార్మిక అసిస్టెంట్ కమిషనర్ ఓం కార్, గ్రావిటా ఇండియా లిమిటెడ్ జియం.టాటా శర్మతో కలసి హెల్మెట్లను పంపిణీ హెల్మెట్ వాడకంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ రాష్ట్ర హైకోర్టు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు హెల్మెట్ వాడకం పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. హెల్మెట్ ధరించకపోవడంతో ఎక్కువ మంది ప్రమాదాల్లో మరణిస్తున్నారన్నారు. రోడ్డు ప్రమాదాలలో 90 శాతం ద్విచక్ర వాహనం నడిపే వారి వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ద్విచక్ర వాహనంపై ప్రయాణించే వారు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలన్నారు. ప్రమాదంలో ఎవరైతే మరణిస్తున్నారో వారి ప్రాణాలే కాకుండా కుటుంబంలో వారిపై ఆధారపడి జీవిస్తున్న వారి జీవితాలను కాపాడవలసిన బాధ్యత వారి పై ఉందన్నారు. ఒకసారి ఇంటి నుండి బయటికి వెళ్తే ఆ మనిషి తిరిగి వస్తారో రారో తెలియదని, అందువల్ల ఈ ప్రమాదాలు నివారించాలంటే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనాలు నడపాలన్నారు. గ్రావిటా ఇండియా లిమిటెడ్ యాజమాన్యం వారి ఆధ్వర్యంలో ఫ్యాక్టరీ లో పని చేసే కార్మికుల ఇతరులకు సుమారు 250 మందికి హెల్మెట్ లు పంపిణీ చేశారు.ఈ సమావేశంలో గ్రావిటా ఇండియా లిమిటెడ్ కు చెంది సిబ్బంది, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఎపి ఆహార భద్రత కార్పొరేషన్ చైర్మన్ విస్తృత పర్యటన

- ప్రభుత్వం అమలు చేసిన మెనూను ఖచ్చితంగా అమలు చేయాలి

- పిల్లలకు బాల్యం చాలా ముఖ్యమైన ఘట్టం

విశాలాంధ్ర-వెదురుకుప్పం: ప్రభుత్వపాఠశాలలు, గురుకుల పాఠశాలలు,ఎఫ్ పి షాప్ లు,ఎఫ్ పి షాప్ లు,పి హెచ్ సి లు అంగన్వాడీ కేంద్రాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆహార భద్రత కార్పొరేషన్ చైర్మన్ విజయ్ ప్రతాప రెడ్డి మంగళవారం విస్తృత పర్యటన చేశారు. ఇందులో భాగంగా పూతలపట్టు,పెనుమూరు, ఎస్ ఆర్ పురం, గంగాధర నెల్లూరు, మండలాలలోని, ఎఫ్ పి షాప్ లు, అంగన్వాడీ కేంద్రాలు, ఎండియు వాహనాల తనిఖీ,పి హెచ్ సి లు పరిశీలించారు.గంగాధర నెల్లూరు మండలం లో అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనాల నిర్వహణపై ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పిల్లలకు బాల్యం చాలా ముఖ్యమైన ఘట్టమని,చదువు చాలా ముఖ్యమని అన్నారు.చదువుకోవడం వలన వారి జీవితం మెరుగుపడుతుందని అందరూ బాగా చదువుకోవాలని తెలిపారు. పౌర సరఫరాల శాఖ ద్వారా పొందే బియ్యం నాణ్యతను పరిశీలించి, రాష్ట్ర ప్రభుత్వం రేషన్, స్కూల్స్, ఐ సి డి ఎస్ లకు నాణ్యమైన బియ్యం ను అందజేస్తుందని అన్నారు. ఇంట్లో అన్నం వండేటప్పుడు గంజి వంచవద్దని అత్తెసరు పద్ధతిలో అన్నం వండుకోవాలని సూచించారు. ఇలా చేయడం వల్ల ఆహారంలోని పౌష్టికత పుష్కలంగా ఉంటుందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం పిల్లల ఆరోగ్యంపై దృష్టి సారించి మంచి నిర్ణయాలతో పాలు, గుడ్లు, వంటి అధిక విటమిన్, ప్రోటీన్ లు కలిగిన ఆహారాన్ని పిల్లలకు అందిస్తుందని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పిల్లలు ఆరోగ్యంగా ఉంటే చదువులో ముందడుగు వేస్తారని, ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం బాలలకు తొలిదశ నుండే అభివృద్ధి పథం లో నడిపేందుకు పైలట్ ప్రాజెక్టులు నిర్వహించారని తెలిపారు. ఈ కార్యక్రమములో డీఎస్ఓ శంకరన్, డీఎం సివిల్ సప్లై బాలకృష్ణ,జిల్లా విద్యాశాఖాధి కారి వరలక్ష్మి,ఐ సి డి ఎస్ అధికారి వెంకటేశ్వరి , సాంఘీక, వెనుకబడిన సంక్షేమ శాఖ డి డి లు చెన్నయ్య, రబ్బానీ భాష తదితరులు పాల్గొన్నారు.

అన్ని రాష్ట్రాల రాజధానుల్లో

శ్రీవారి ఆలయ నిర్మాణానికి ఉచితంగా స్థలం కేటాయించండి

పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు లేఖ ద్వారా కోరిన టీటీడీ చైర్మన్

విశాలాంధ్ర-తిరుమల కల్చరల్: దేశంలోని అన్ని రాష్ట్రాల రాజధానుల్లో శ్రీవారి ఆలయం నిర్మాణానికి ఉచితంగా స్థలం కేటాయించాలని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు కోరారు. ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు లేఖ రాశారు. దేవాలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలే కాదని, దేవాలయాలు సమాజ అభివృద్ధికి దోహదపడతాయని పేర్కొన్నారు. 'దేశాభివృద్ధిలో టెంపుల్ టూరిజం ప్రత్యేక పాత్ర పోషిస్తుంది. ఆధ్యాత్మిక వైపు అందరూ అడుగులు వేస్తున్నారు. ప్రతి రాష్ట్ర రాజధానిలో వేంకటేశ్వరస్వామి ఆలయం ఉండాలి. దేశంలోని ప్రధాన ప్రాంతాల్లో కూడా శ్రీవారి ఆలయాలు ఉండాలి. కోట్ల మంది భక్తులు దేవాలయాలకు విరాళాలు ఇస్తున్నారు. వాటిని విద్య, వైద్యం సహా ఇతర సేవ కార్యక్రమాల కోసం ఖర్చు చేస్తున్నాం. మన సంస్కృతి, వారసత్వ పరిరక్షణకు దేవాలయాలు ప్రధాన పాత్ర పోషిస్తాయి' అని ఆయన లేఖలో పేర్కొన్నారు.

అదృశ్యమైన బాలికను గంటల వ్యవధిలో గుర్తించిన తిరుమల పోలీసులు

తిరుమల పోలీసులను అభినందించిన జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు

విశాలాంధ్ర-తిరుమల కల్చరల్: తిరుమలలో నిన్న సాయంత్రం 6 గంటలకు ఆస్థాన మండపం దగ్గర పని చేస్తున్న కరుణశ్రీ, .నరసింహులు యొక్క కుమార్తె దీక్షిత, వయసు 4 సం, కనబడకుండా పోవడంతో బాలిక తల్లిదండ్రులు 7:30 గంటలకు పోలీసులను ఆశ్రయించారు పోలీసులు వెంటనే అప్రమత్తం అయి ఆ విషయాన్ని జిల్లా అధికారులకు, సిబ్బంది కీ వైర్లెస్ సెట్ మరియు వాట్సప్ గ్రూపుల ద్వారా తెలియజేసి అప్రమత్తత ప్రకటించారుతప్పిపోయిన బాలిక కోసం జిల్లా అంతట వాహనాల తనిఖీ మొదలుపెట్టారు తిరుమలలో బాలిక అదృశ్యమైన విషయము తెలుసుకున్న జిల్లా ఎస్పీ వెంటనే కమాండ్ కంట్రోల్ ద్వారా జిల్లా పోలీసులను అలెర్ట్ చేశారుఎస్పీ ఆదేశాలు మేరకు తిరుమల అదనపు ఎస్పీసహా పోలీసులు బృందాలుగా ఏర్పడి తప్పిపోయిన బాలిక కోసం వెతకడం మొదలు పెట్టారు ఒక బృందం పోలీసులు తిరుమల కమాండ్ కంట్రోల్ లో సిసి కెమెరాల విజువల్స్ పరిశీలించి ఆ బాలిక ఒక మహిళతో పాటు తిరుపతికి వెళ్లే ఆర్టీసీ బస్సు ఎక్కినట్లుగా గుర్తించారు వెంటనే ఒక బృందం వారు తిరుమల మరియు తిరుపతి ఆర్టీసీ డిపో మరియు బస్టాండ్ ల వద్ద కాపు కాచి, డిపో మేనేజర్లు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ల సహకారంతో బస్సు డ్రైవర్లను విచారించడం మొదలు పెట్టారు బాలిక మరియు మహిళ ఫోటోలను ఆర్టీసీ మరియు ప్రైవేటు టాక్సీల వాట్సప్ గ్రూపులలో షేర్ చేశారు బాలికను తన వెంట తీసుకు వెళ్లిన మహిళ ఎవరు అని గుర్తించేందుకు తిరుమల పోలీసు బృందం స్థానిక సానిటరీ వర్కర్ల తో మాట్లాడి ఆ మహిళ ఫోటోలను వాట్సప్ గ్రూపులను షేర్ చేశారుఏ సానిటరీ వర్కర్ల సూపర్వైజర్లు ఆ మహిళలని తిరుపతికి చెందిన వెంకటరమణ, 50 సంలు గా గుర్తించారు పోలీసు టెక్నికల్ బృందం వారు ఆ సెల్ నెంబర్ లొకేషన్ మరియు అడ్రస్ ను గుర్తించి, అది తిరుపతి చిన్న కాపు లేఅవుట్ ఏరియాలో ఉన్నట్టుగా గుర్తించి. ఆఫీసర్లకు అందజేశారు తిరుపతి పట్టణ పోలీసులు క్రైమ్ పోలీసులు, తిరుమల పోలీస్ బృందాలు నేరుగా ఆ మహిళల ఇంటికి చేరుకున్నారు, అక్కడ ఆ బాలిక ఆచూకీ గుర్తించారు తిరుమల మరియు తిరుపతి పోలీసులు సంయుక్తంగా పనిచేసి, వెంటనే స్పందించి అదృశ్యం అయిన చిన్నారి దీక్షిత ను గుర్తించి సురక్షితంగా వారి తల్లితండ్రులుకు అప్పగించారుఎస్పీ హర్షవర్ధన్ రాజు తిరుమల సందర్శించి కేసు పూర్వాపరాలు గురించి విచారించి,పోలీస్ బృందాలను అభినందించారు.

సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు

విశాలాంధ్ర -చిత్తూరు : సైబర్ క్రైమ్ ఆధునిక యుగాన్ని ఆందోళనకు గురి చేస్తోందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు పేర్కొన్నారు.సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆన్లైన్ లావాదేవీలకు కూడా దూరంగా ఉండాలని తెలియజేశారు. ఇటీవల సైబర్ మోసాలు పెచ్చు మీరుతున్న నేపథ్యంలో ఢిల్లీ పార్లమెంట్ సమావేశాలలో కూడా ఈ విషయం చర్చకు వచ్చినట్లు తెలిపారు. చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గంలో సైబర్ మోసాలు జరగకుండా చర్యలు చేపట్టాలని అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. సైబర్ క్రైమ్ మహమ్మారికి ఆజ్యం పోసే మానసిక ఉచ్చులు, హైటెక్ దోపిడీలు, డిజిటల్ మోసాలను బట్టబయలు చేయాలని సూచించారు. డిజిటల్ యుగంలో ఆన్లైన్ ఆర్థిక లావాదేవీల పై సంపూర్ణ అవగాహన కలిగిఉండాలన్నారు. భారతదేశం ఆర్థిక సైబర్ మోసాలకు నిలయంగా మారిందని అంతర్జాతీయంగా వెల్లడైన నేపథ్యంలో, 2023లోనే 1.13 మిలియన్ కేసులు నమోదైన విషయాన్ని భారత ప్రభుత్వం గుర్తించిందని వివరించారు. దాదాపు 200,000 కేసులతో ఉత్తరప్రదేశ్ అగ్రస్థానంలో ఉందని, ఆ తర్వాత మహారాష్ట్ర, గుజరాత్, రాజస్థాన్, హర్యానాలు ఉన్నాయని లోక్‌సభ ఇచ్చిన సమాధానంలో వెల్లడైనట్లు వివరించారు. ఆన్లైన్ లావాదేవీల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.